# తానా పత్రిక


## Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 10 ❖ August 2022




Azadi Ka Amrit Mahotsav

We congratulate

TANA

on it's

Successful completion of

22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

Chowdary 'Charlie' Yalamanchili, President

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-29 Issue-10**
**August 2022**

*

***Editor***
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

***Associate Editor***
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



***President***
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

***Executive Vice President***
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

***Immediate Past President***
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

***Secretary***
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

***Treasurer***
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

***Joint Secretary***
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

***Joint Treasurer***
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

***Community Services Coordinator***
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

***Cultural Services Coordinator***
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

***Women Services Coordinator***
**Uma Katiki**

***International Coordinator***
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

***Sports Coordinator***
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

***Councilor-at-large***
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

***Chairman, Board of Directors***
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

***Chairman, Foundation***
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

***Regional Coordinators***
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA





ముఖచిత్రం
ఆజాదీ కా అమృత్ మహోత్సవ్




గోదావరి వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ
20

TANA Summer Chess Camp
34



డాలస్‌లో బ్యాక్ పాక్‌ల పంపిణీ
24





TANA AG Fintax Cricket Cup-2022
35



TANA Honoured Chief Justice of India
28

TANA Flag Football League
38



ట్రైన్ లైక్ ఏ హిమాలయన్ యోగి
30




## ఇంకా...


| | |
|---|---|
| Editorial | ... 05 |
| TANA President's Message | ... 06 |
| TANA Executive Committee | ... 08 |
| TANA Regional Coordinators | ... 09 |
| TANA Board of Directors | ... 10 |
| TANA Foundation | ... 11 |
| TANA Management Report | ... 12 |
| TANA Foundation Donation Form | ... 16 |
| లక్ష్మీ దేవినేని లాప్‌టాప్ వితరణ | ... 18 |
| శ్రీని, లక్ష్మి యలవర్తి జంట ఆదర్శం | ... 18 |
| Laptops Donation to Girls | ... 19 |
| TANA Foundation 5k Walk in Ohio | ... 22 |
| వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి | |
| అన్వేషణ-2 | ... 40 |
| కవిత | |
| ఋణగ్రస్తం | |
| - పాపినేని శివశంకర్ | ... 51 |
| కథ | |
| అద్దంలో జిన్నా | |
| - దేవరకొండ బాలగంగాధర తిలక్ | ... 52 |
| భారీ పారితోషికాలు... సీనియర్లు కూడా సై | |
| - శ్రీ అట్లూరి & జలపతి | ... 57 |
| అటు సమస్య... ఇటు పరిష్కారం | |
| - శ్రీ అట్లూరి & జలపతి | ... 59 |



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

చూస్తూండగా స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయాయి. ఇంతకాలమూ ఏమైనా ప్రగతి సాధించామా అంటే సాధించాము. కానీ సాధించాల్సిన వెలితి కూడా ఎక్కువగానే వుంది. రవాణా సౌకర్యాలు బాగా పెరిగాయి. అలాగే ప్రధాన నగరాలను కలిపే రహదారులు కూడా వచ్చాయి. సాంకేతికపరంగానూ ముందంజ వేస్తున్నాము. కానీ చైనాతో పోల్చుకుంటే ఎంతో వెనకబడే ఉన్నాము. ఊరూరా దేశం నిండా ఇంజనీరింగ్ కాలేజీలు పుట్టాయి కానీ, వేరే విభాగాల్లో ఇప్పటికీ యూనివర్శిటీల మీదే ఆధారపడి ఉన్నాం. విద్యా సంస్కరణలు జరగాల్సిన అవసరం ఎంతైనా వుంది. విశ్వవిద్యాలయాలకి పూర్వ వైభవం పునరుద్ధరణ జరగాలి. పుట్టగొడుగుల్లా ప్రైవేటు కాలేజీలు వచ్చాయి కానీ యూనివర్సిటీ చదువులు తగ్గాయనే చెప్పాలి. ముఖ్యంగా నైపుణ్యమూ, నాణ్యతా.

అవినీతి కూడా పెరిగిందనే పత్రికలన్నీ ఘోషిస్తున్నాయి.

ఖాళీలు చాలా వున్నా, కొన్ని అయినా ప్రగతిపథం వైపు పయనిస్తున్నాయి. ఇది మెచ్చుకోతగ్గ విషయం. వీటితో పాటు భక్తి కూడా విశృంఖలంగా పెరిగింది. ప్రతీ వీధికో రెండు మూడు గోపురాలు వెలుస్తున్నాయి. అవి వద్దని కాదు; వాటికంటే ముఖ్యమైనదీ, అవసరమైనదీ విద్య. అది అందరికీ అందుబాటులో ఉండాలి. ఒకప్పుడు నాలుగైదుండే IITలు చాలా పెరిగాయి. వీటికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రతీ యూనివర్శిటీని IITల తీరులో మలచగలిగితే అందరికీ ప్రయోజనం ఉంటుంది.

కనీసం ఇంకో పాతికేళ్లలో వచ్చే శత సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవం నాటికి మరింత ప్రగతి సాధించాలని కోరుకుందాం!

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యకర్తలకీ అందరికీ 75వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే ఈనాటి మన ప్రగతికి పునాది. ఈ డెబ్బై అయిదేళ్లలో ఆర్థికంగా, సాంకేతికపరంగా అంచనాలకి మించే ప్రగతి సాధించాము. ప్రగతికి కొలమానాలంటూ ఉండవు. ఎంత సాధించినా ఇంకాస్త మిగులుతూనే ఉండడం సహజం. అభివృద్ధిపరంగా గత పాతికేళ్లలో ఎక్కువే సాధించాం. అయినా ఇంత పెద్ద దేశంలో ఇంకా చెయ్యాల్సినవి ఉంటూనే వుంటాయి. సాంకేతికపరంగా ముందంజ వేసాము. ముఖ్యంగా కంప్యూటర్ టెక్నాలజీలో. కొన్ని లక్షలమంది భారతీయులు, అందునా ముఖ్యంగా తెలుగువారు అమెరికా, యూరప్ దేశాలలో నివాసం ఉంటున్నారంటే కారణం సాంకేతికపరంగా మనం ముందుకెళ్లడం వల్లనే సాధ్యపడింది. అంతెందుకు ఎంతోమంది భారతీయులు అమెరికాలోనే ఎన్నో ఉన్నత స్థానాల్లోనూ, పదవుల్లోనూ ఉన్నారంటే సాంకేతికపరంగా మనం సాధించిన ప్రగతే కారణం. ముందు ముందు మరిన్ని విజయాలు సాధించి ప్రపంచంలోనే గొప్ప దేశంగా రూపుదిద్దుకోవాలని ఆశిద్దాం!

తానా సంస్థాగతపరంగా ఇండియాలోనూ, అమెరికాలోనూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంది. క్రితం నెలలో జి.సి.ఎఫ్ కేన్సర్ స్క్రీనింగ్

క్యాంపు నిర్వహించాము. హైద్రాబాదులో బసవతారకం కేన్సర్ ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాము. ఇవి కాకుండా తానా ఫౌండేషన్ తరఫున **Eye Camp, Hearing Camp** వంటివి కూడా నిర్వహించాము.

ఆగస్టు 15న బే ఏరియాలో పెద్ద యెత్తున 'తిరంగా యాత్ర'లో భాగంగా అతి పెద్ద భారత దేశపు జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఎంతోమంది పాల్గొన్న ఆ కార్యక్రమంలో తానా ప్రధానపాత్ర వహించింది. అలాగే తానా ఫౌండేషన్ వారు **Lirbraries beyond the Books** కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రతీ నెలా 'తాన ప్రపంచ సాహిత్యవేదిక' వారి కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోంది. తానా తెలుగు సాంస్కృతిక సిరులు కూడా విజయవంతంగా జరుగుతున్న కార్యక్రమం.

ఇంకా - ఇండియాలో 200మంది పేద విద్యార్థులకి బ్యాక్‌ప్యాక్ పంపిణీ జరిగింది. అలాగే **Train Like Himalayan Yogi** అనే యోగా కార్యక్రమం డల్లాస్ నగరంలో విజయ వంతంగా జరిగింది.

అమెరికాలో వేసవి సమయం కాబట్టి, పలునగరాల్లో **Cricket, Vollyball, Football, Chess Tournament** వంటి క్రీడాపోటీలు తానా నిర్వహిస్తూనే వుంది.

ఇవన్నీ విజయవంతంగా జరగడానికి ప్రధాన కారణం తానా నాయకవర్గమూ, కార్యకర్తలూ. అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు.

అమెరికాలో వేసవి ముగిసి స్కూళ్లు మొదలయ్యే తేదీలు దగ్గర పడుతున్నాయి.

ఈ వేసవి కాలాన్ని కుటుంబసమేతంగా అందరూ సంతోషంగా గడిపారని ఆశిస్తూ -

మీ
అంజయ్య చౌదరి లావు

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*



**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Nagamalleswara Panchumarthi**
*Appalachian*


**Srinivas Vuyyuru**
*Capital*


**Sateesh Kommana**
*DFW*


**Sunil Koganti**
*Mid-Atlantic*


**Hanumantha Cherukuri**
*Midwest*


**Pradeep Kumar Gaddam**
*New England*


**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*


**Srinivas Gogineni**
*North*


**Sai Bollineni**
*North Central*


**Padma Bhogavalli**
*North West*


**Ram Thota**
*Northern California*


**Ravichandra Vadlamudi**
*Ohio Valley*


**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*


**Kishore Yarlagadda**
*South Central*


**Ratna Prasad Gummadi**
*South West*


**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# MANAGEMENT REPORT
## TANA Executive Committee
### For the period ended March 30, 2022

## PROFIT AND LOSS
**January- March 2022**

| | Total |
|---|---|
| **INCOME** | |
| Covid-19 Receipts | 13,449.00 |
| Donations Received | |
| TANA Feed the Hunger | 1.00 |
| TANA Foundation Income | 82,503.00 |
| TANA Regional Promotion Receipts | 29,431.35 |
| Chicago Cricket Sponsorship | 500.00 |
| **Total TANA Regional Promotion Receipts** | **29,931.35** |
| TANA SPMVV KALASALA Receipts | 44,470.00 |
| Team Square Receipts | 3,300.00 |
| **Total Donations Received** | **160,205.35** |
| Membership Receipts | |
| LM - Life Membership Due to BOT | 2,186,107.50 |
| **Total Membership Receipts** | **2,186,107.50** |
| St.Louis - Receipts | 1,650.00 |
| TANA Pusthaka Mahodhyamam | 5,271.00 |
| TANA DFW Food Drive | 1,000.00 |
| TANA Facebook Receipts | 2,017.00 |
| TANA Matrimonial Receipts | 3,760.00 |
| TANA Paatasala Receipts | 8,703.50 |
| TANA Parent Networking | 1,200.00 |
| TANA Prapancha Sahitya Vedika receipts | 33,000.00 |
| TANA Sankeerthana Receipts | 1,200.00 |
| **Total Income** | **2,417,563.35** |
| **GROSS PROFIT** | **2,417,563.35** |

## EXPENSES

| | |
|---|---|
| Covid-19 Expenses | 23,075.55 |
| Donations & Projects- Cultural Pramotion | 359.45 |
| **Total Donations & Projects** | **359.45** |
| DTLC Literary Expenses | 4,140.00 |
| Operating Expense | 5,567.56 |
| Admin_Expenses | 1,727.61 |
| Advertising Expenses | 156.70 |
| Bank Service Fee | 331.19 |
| Authorize.net | 3,128.67 |
| Bank of America Service Fee | 1.00 |
| Chase Bank Service Fee | 31,544.42 |
| **Total Bank Service Fee** | **35,005.28** |
| Email & Marketing | 590.00 |
| TANA Patrika Expense | 1,493.38 |
| Website Expense | 1,363.13 |
| **Total Operating Expense** | **45,903.66** |
| Paatasala Expenses | 21,601.58 |
| Payments to Board & Foundation | |
| Life Membership Payments to TANA Board | 114,411.50 |
| **Total Payments to Board & Foundation** | **114,411.50** |
| Pusthak Mahotsavam Expenses | 1,191.79 |
| Special Events Expense | |
| TANA Regional Promotion Expenses | 22,532.65 |
| TANA Kids Summer Camp | 500.00 |
| **Total TANA Regional Promotion Expenses** | **23,032.65** |
| **Total Special Events Expense** | **23,032.65** |
| TANA Prapancha Sahitya Vedika | 2,173.01 |
| TANA Sankeerthana Expenses | 1,294.36 |
| Team Square Expense | 15,700.99 |
| **Total Expenses** | **252,884.54** |
| **NET OPERATING INCOME** | **2,164,678.81** |
| **NET INCOME** | **2,164,678.81** |

# TANA FOUNDATION BALANCE SHEET
## As of March 31, 2022

| | April-June, 2021 | July- Sept., 2021 | Oct- Dec, 2021 | Jan- Mar, 2022 |
|---|---|---|---|---|
| **ASSETS** | | | | |
| **Current Assets** | | | | |
| Bank Accounts | $2,418,994.79 | $2,290,823.78 | $2,516,889.79 | $3,346,311.61 |
| **Other Current Assets** | | | | |
| FirstFedCaifornia CD | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| Vanguard Mutual Funds | 395,626.36 | 395,626.36 | 395,626.36 | 395,626.36 |
| **Total Other Current Assets** | **$395,626.36** | **$395,626.36** | **$395,626.36** | **$395,626.36** |
| **Total Current Assets** | **$2,814,621.15** | **$2,686,450.14** | **$2,912,516.15** | **$3,741,937.97** |
| **TOTAL ASSETS** | **$2,814,621.15** | **$2,686,450.14** | **$2,912,516.15** | **$3,741,937.97** |
| **LIABILITIES AND EQUITY** | | | | |
| **Liabilities** | | | | |
| Current Liabilities | | | | |
| Accounts Payable | 490,993.92 | 500,993.92 | 490,943.92 | 490,993.92 |
| **Total Accounts Payable** | **$490,993.92** | **$500,993.92** | **$490,943.92** | **$490,993.92** |
| **Total Current Liabilities** | **$490,993.92** | **$500,993.92** | **$490,943.92** | **$490,993.92** |
| **Long-Term Liabilities** | | | | |
| L.T. Gain/Loss in Stocks&Bonds | -8,237.62 | -12,779.75 | -14,996.36 | -18,229.52 |
| Transfer to Endowment | 584,413.00 | 584,413.00 | 584,413.00 | 584,413.00 |
| **Total Long-Term Liabilities** | **$576,175.38** | **$571,633.25** | **$569,416.64** | **$566,183.48** |
| **Total Liabilities** | **$1,067,169.30** | **$1,072,627.17** | **$1,060,360.56** | **$1,057,177.40** |
| Equity | | | | |
| Opening Bal Equity | -31,873.99 | -31,873.99 | -31,873.99 | -31,873.99 |
| Retained Earnings | 1,890,740.67 | 1,890,740.67 | 1,890,740.67 | 1,884,029.58 |
| Net Income | -111,414.83 | -245,043.71 | -6,711.09 | 832,604.98 |
| **Total Equity** | **$1,747,451.85** | **$1,613,822.97** | **$1,852,155.59** | **$2,684,760.57** |
| **TOTAL LIABILITIES AND EQUITY** | **$2,814,621.15** | **$2,686,450.14** | **$2,912,516.15** | **$3,741,937.97** |

# TANA EXECUTIVE COMMITTEE BALANCE SHEET

## As of March 31, 2022

| | Total |
|---|---|
| **ASSETS** | |
| **Current Assets** | |
| **Bank Accounts** | |
| BoA Checking Account Primary | 65,208.46 |
| Chase_Checking_1393_C2 | 2,494,683.86 |
| Chase_Checking_1934_C1 | 108,812.67 |
| **Total Bank Accounts** | **2,668,704.99** |
| Accounts Receivable | 61,650.00 |
| **Total Accounts Receivable** | **61,650.00** |
| **Total Current Assets** | **2,730,354.99** |
| **TOTAL ASSETS** | **$2,730,354.99** |
| **LIABILITIES AND EQUITY** | |
| Accounts Receivable | 61,650.00 |
| **Total Accounts Receivable** | **61,650.00** |
| **Total Current Assets** | **2,730,354.99** |
| **TOTAL ASSETS** | **$2,730,354.99** |

## TANA BoD Bank Accounts Summary

**January 1, 2022 to March 31, 2022**

**Q1 – 2022**

| | |
|---|---|
| **Opening Balance - 01/01/2022** | **$297,241.23** |
| Interest Received | -N/A- |
| Bank Charges - wire transfer fees | $15 |
| Life Membership receipts from EC 01/06/2022 | 114,411.50 |
| **Closing Balance - 03/31/2022** | **$411,617.73** |

## TANA BOD Assets and Liabilities statement as of March 31, 2022

| | |
|---|---|
| **Assets** | |
| Wells Fargo Bank Balance | $411,617.73 |
| Investment Account | $2,062,467.50 |
| **Liabilities / Equity** | |
| Life Member Fund * | |
| Century Fund | |
| **Total** | **$2,474,085.23** |

*Prepared by*

**Ashok Babu Kolla**

*TANA Treasurer*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________

Address: ______________________________

Email Address: ____________________ Phone: ____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________

Billing Address: ______________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA




# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

**CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD**

**EVERY SUNDAY**
**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



### Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

**RAJA KASUKARTHI**
Community Services Coordinator

**BHARATH MADDINENI**
Joint Treasurer

**HITESH VADLAMUDI**
International Coordinator

**VENKAT MEESALA**
SouthEast Regional Coordinator

**SASHIDHAR JASTY**
TANA Cares Chair

**NAGESH DODDAKA**
Visitor Insurance & Medical Services Chair

## లక్ష్మి దేవినేని లాప్‌టాప్ వితరణ




గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలం కాకుమాను గ్రామానికి చెందిన వెట్టం వెంకటేష్ అనే యువకుడు నిరుపేద కుటుంబంలో జన్మించి చదువుల్లో రారాజులా NIT ర్యాంకు సాధించి త్రిపుర రాష్ట్రంలోని అగర్తల CSEలో ఉచితంగా సీటు సంపాదించాడు. మూడో సంవత్సరం చదువుతున్న యువకుడికి లాప్‌టాప్ అవసరం ఉండగా అతను తానా ఫౌండేషన్ సహకారం అందించాలని కోరాడు. ప్రవాస ఆంధ్రులు దేవినేని లక్ష్మి, సామినేని రవి, ఉప్పుటూరి రామచౌదరి, సహకారంతో దేవినేని లక్ష్మి, తానా ఫౌండేషన్ ద్వారా 48 గంటల్లో వెంకటేష్‌కు కాకుమాను జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు జవహర్ రాణి మరియు స్కూల్ Pet గోపి చేతుల మీదుగా లాప్‌టాప్ అందజేశారు.

ఆ యువకుడు మాట్లాడుతూ... ఈ సహకారం ఎంతో విలువైనదని, నేను చదువుకొని ఉద్యోగం చేస్తూ నేనింకోకరికి సహాయపడతాను అన్నాడు. తానా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపాడు.

## శ్రీని, లక్ష్మి యలవర్తి జంట ఎందరికో ఆదర్శం

తానా ఫౌండేషన్ ఆదరణ కార్యక్రమంలో భాగంగా శ్రీని, లక్ష్మి యలవర్తి జంట, జయలక్ష్మీపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన లక్ష రూపాయల విలువైన బల్లలు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు వారి తల్లితండ్రుల చేతుల మీదుగా అందచేసి, ఆదర్శప్రాయంగా నిలిచారు.



# Laptops Donation to Economically Backward Girls



Telugu Association of North America Foundation with the help of donors donated laptop to B.Tech students Sravanti Bonigal from Kakuman of Guntur District and G. Haripriya from Upparapalem.

We thank our donors Ram Chowdary Upputuri, Ravi Samineni, Vamsi Vasireddy, Nunna Vinay, Raja Kasukurthi, SSP Nidamanuri, Ravi Chandra Vadlamudi, Shashank Yarlagadda, Ravi Potluri, Vikram Prabhala, Siddartha Revur, Sumanth Ram, Purusothama Chowdary Gude, Sateesh Kommana, Chandrika Nallamothu, Patti Raghu, Satish Chinta, Tagore Mallineni and others… helping these two kids to improve their skills.



# గోదావరి వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ




భారీ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ఎన్నో గ్రామాలు జలమయం అయ్యాయి, దాంతో ముంపు మండలాల ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. వారికి నేను వున్నాను అంటూ తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని కాచవరం గ్రామం, కూనవరం మండలం, అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ఉన్న గ్రామాల ప్రజలకు నిత్యావసర వస్తువులను వరద బాధితులకు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆగస్ట్ 4న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు నిత్యావసర వస్తువులతో పాటు, పిల్లలకు పుస్తకాలు అందించారు. అలాగే దాతలు సహృదయంతో ముందుకి వచ్చి తమ సహకారం కూడా ఈ క్రింది లింకుల ద్వారా అందించవలసిందిగా కోరారు.

Donate generously by clicking
https://tana.org/projects/GodavariFloodRelief






First Klass
Shot on realme 8 Pro | 108MP


NA FOUNDATION
గ్రామం, కూనవరం మండలం,
ASR జిల్లాలో
ద బాధితులకు
అందిస్తున్న
ండేషన్ వారికి
ధన్యవాదాలు
కాచవరం గ్రామ ప్రజలు
VENKATA RAMANA
YARLAGADDA
Chairman
TANA Foundation


తానా ఫౌండేషన్
INDIA
Shot on realme 8 Pro | 108MP





# TANA Foundation 5k Walk in Columbus, Ohio



www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner | DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**





# డాలస్‌లో 200 మందికి పైగా పేద విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

అమెరికాలోని పేద విద్యార్థులకు తానా మాజీ అధ్యక్షుడు డా.నవనీత కృష్ణ ఆలోచన నుండి ప్రారంభమయిన తానా బాక్‌పాక్ వితరణ కార్యక్రమాన్ని డాలస్, టెక్సాస్‌లో తానా డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన ఆధ్వర్యాన, ప్రస్తుత తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి సారథ్యంలో ఏర్పాటు చేశారు. మన తెలుగువారెందరికో అమెరికా జీవనోపాధి కల్పించి, సొంత పౌరులతో సమానంగా పని చేయడంలో, మన ప్రవాసుల ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పించి, మనకు ఎంతో ఇచ్చిన దేశానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే సదుద్దేశంతో ప్రవాసంలో వున్న తెలుగువారితోపాటు అమెరికా సమాజంతో మమేకమై ఇక్కడ పేదరికంలో వున్న వారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పడానికి చాలా ఆనందంగా వుందన్నారు. ఇటువంటి సమాజ సేవాకార్యక్రమాలు చేపట్టడానికి, తానాలాంటి స్వచ్ఛంద సంస్థకి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన దాతలు మరియు కార్యకర్తలకు తానా బృందం ధన్యవాదాలు తెలియజేశారు.

తానా డాలస్‌లో స్థానిక యూలెస్‌లోని H.E.B పాఠశాలలో 200 మందికి పైగా పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంట నుంచి డాలాస్‌కు వచ్చి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా వుందని, సతీష్ కొమ్మన తెలియజేశారు.







తానా డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, మరిన్ని సమాజ సేవాకార్యక్రమాలతో అన్ని సంస్థలతో కలసి పనిచేసేందుకు తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, రాబోయే కాలంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మరియు తానా కార్యవర్గ బృందం సహకారంతో మీ ముందుకు వస్తామని, అందరు తానా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

H.E.B ISD సూపరింటెండెంట్ డా. జో హ్యారింగ్‌టన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తానావారు H.E.B ISD స్కూలుకు అందిస్తున్న సహాయాన్ని అభినందించి, H.E.B ISD ఫ్యామిలీస్ తరుపున (తానా) కు కృతజ్ఞతలు తెలియజేశారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా పూర్వాధ్యక్షులు డా. నవనీతకృష్ణ గారు ప్రారభించిన బ్యాక్‌పాక్ కార్యక్రమం అమెరికా దేశం అంతటా మంచి ప్రజాదరణ పొందింది అన్నారు. అమెరికా మేము ఈ దేశంలో చాలాకాలం నుంచి నివశించడాని అవకాశం కల్పించందని, అటువంటి సదవకాశం కల్పించిన ఈ దేశ సమాజానికి తిరిగి ఇవాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని, అలాగే తానా ఫౌండేషన్, తానా టీమ్ స్క్వేర్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అమెరికా లోను, ఇండియాలోను చేపడుతుందని తెలియజేసారు. తానాకు ఈ అవకాశం ఇచ్చిన H.E.B ISD వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తానా డాలాస్ టీం సతీష్ కొమ్మన, లోకేష్ నాయుడు కొణిదల, డా. ప్రసాద్ తోటకూర, శ్రీకాంత్ పోలవరపు, అశోక్ కొల్లా, మురళి వెన్నం మరియు స్థానిక తానా సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.















తానా కోశాధికారి అశోక్ కొల్లా మాట్లాడుతూ, బ్యాక్ పాక్ కార్యక్రమం డాల్లస్‌తోపాటు, అమెరికా అంతట పలు నగరాలలో కూడ చేపడుతున్నందుకు ఆనందంగా వుందని, ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను తానా ద్వారా నిర్వహిస్తాం అని చెప్పారు. డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, తానా పూర్వాధ్యక్షులు డా. నవనీతకృష్ణ ప్రారంభించిన బ్యాక్ ప్యాక్ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం చాలా సంతోషం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికి శుభాభినందనలు తెలియజేసి, ప్రతిసంవత్సరం ఈ కార్యక్రమం తానా ద్వారా కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా కార్యవర్గ బృందం శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, డా. ప్రసాద్ తోటకూర, చంద్ర పోలీస్, ప్రమోద్ నూతేటి, లెనిన్ వీరా, వెంకట్ బొమ్మ, దిలీప్, సుధీర్ చింతమనేని, పరమేష్ దేవినేని తదితరులు విరాళాలు అందించి, కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. తానా బ్యాక్‌పాక్ కార్యక్రమం చేపట్ట డానికి సహకరించిన H.E.B ISD ప్రతినిధులకు, వివిధ ప్రసార మాధ్యమాలకు, కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు తానా డాలాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు. ❁



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# TANA HONOURED CHIEF JUSTICE OF INDIA




TANA (Telugu Association of North America) in association with AIA hosted a grand community reception event for the Chief Justice of India in Bay Area California.

The TANA team, represented by Ram Thota, Regional Representative, TANA Northern California, greatly facilitated CJI (Chief Justice of India) Sri N V Ramana Garu and briefly presented to him about TANA's greater role in serving the Northern California Telugu Community.

TANA President Anjaiah Chowdhary Lavu congratulated the TANA Northern California team and the event organizers. TANA Regional Representative, Northern California, Ram Thota thanked all the TANA , Patasaala volunteers and the entire TANA Leadership for their extended support in making this event a memorable & grand successful one.





ASSOCIATION OF INDO AMERICANS
'Justice'


ASSOCIATION OF INDO AMERICANS
'Justice'
Sri N.V RAMA

# 'ట్రైన్ లైక్ ఏ హిమాలయన్ యోగి'

## యోగా శిక్షణ కార్యక్రమానికి ఆదరణ

డాలస్‌లో తానా ఆధ్వర్యంలో 'ట్రైన్ లైక్ ఏ హిమాలయన్ యోగి' యోగా శిక్షణా కార్యక్రమం అద్భుతంగా జరిగింది. డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రస్తుతం ప్రపంచం అంతా కరోనా, ఆర్థిక మాంద్యంలో కొట్టు మిట్టాడుతున్న తరుణంలో ప్రవాసంలో వున్న తెలుగువారి కోసం, ప్రస్తుత్తం వున్న ఒత్తిడులను అధిగమించడానికి, ఆరోగ్యాన్ని మెరుగు పరచు కోవడంలో యోగా కార్యక్రమం దోహదపడుతుందని, తానా బృందం సహాయ సహకారాలతో మీ ముందుకు తీసుకురావడం జరిగింది అని చెప్పారు. యోగా వలన ఆరోగ్యంతో పాటు, మనోధైర్యం, రోగనిరోధక శక్తి వంటి పలు ప్రయోజనాలు వున్నాయని తెలియజేసి, యోగా గురువు 'చుక్కపల్లి కిరణ్'గారిని డాలస్ తీసుకురావడంలో సహాయ సహకారాలు అందించిన సుబ్బరాయ చౌదరికి ధన్యవాదాలు తెలిపి, 'చుక్కపల్లి'




గారిని వేదిక మీదికి ఆహ్వానించారు.

'కిరణ్ చుక్కపల్లి' యోగా అంటే ఏమిటి, ఎలా మనతరం వారికి వచ్చింది అని చెప్తూ, గత 1400-









1500 సంవత్సరాల క్రితం ఎందరో మన భారత దేశంపై దండయాత్ర, పరిపాలన సాగించినా, ఇప్పటికీ మన హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ మన ఋషులు, గురువులు ఈ యోగా ఆర్ట్ ఫాంను సంరక్షిస్తూ, గుప్తంగా సాధన చేసి మన తరతరాలకు అందేలా చేశారు. అదృష్టవశాత్తు గురు పరంపర వలన నాకు హిమాలయాల్లో గురువుల సహకారంతో నేర్చుకునే అవకాశం కలగడం, గురు మండలం నుంచి మంచి గురువు దీవెనతో నేర్చుకోగలగడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ యోగా ప్రక్రియ చాలా క్లిష్టమైనది అని, గురువుగారి సమక్షంలో ముందుగా సరియైన పద్ధతిలో నేర్చుకుంటే మంచి సత్ఫలితాలు వుంటాయని చెప్పారు. మీరు చేస్తున్న యోగా ప్రక్రియ సరిగా చెయ్యకపోతే ఎన్నటికీ పూర్తి చేయలేరని, అందుకే అన్నీ తెలిసిన మంచి గురువు దొరకడం అదృష్టం అన్నారు. నన్ను చాలామంది పాశ్చాత్యులు, 'మీరు ఏ రకమైన యోగి? హఠ యోగా లేక అష్టాంగ యోగా?' అని ప్రశ్నించేవారని, కాని దానికి సమాధానం చాలా క్లిష్టమైనదని అన్నారు. నిజానికి హఠ యోగి కావాలంటే అంత సులువు కాదని, మిమ్మల్ని మీరు మార్చుకోవడానికి ఇంద్రియాలు, ఊపిరి పై ఎనిమిది రకాలైన నియంత్రణ వుండాలి. అటువంటి నియంత్రణను ప్రదర్శించిన వారు సాయిబాబా, రమణ మహర్షి, స్వామి రామకృష్ణ వంటి వారు అని, ఈ ఆధునిక చరిత్రలో అలాంటి పట్టు సాధించిన వారు అరుదు అని అన్నారు.

హఠ యోగ చాలా క్లిష్టమైనదని, దానికి సరళీ కృతమైన సంస్కరణ అయిన 'అష్టాంగ యోగ'ను



పతాంజలి మహర్షి మనకు అందించారు. అన్ని గ్రంథాల సారం స్థిరం, సుఖం, ఆసనం అని, యోగా ద్వారా ఇది సాధ్యం అవుతుందని చక్కగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. తరువాత మేము ఈ యోగా ప్రక్రియను 7 మండలాలుగా రూపొందించాము అని విన్యాస ఆసనాలను (అధర్ముఖ), శ్వాస ప్రక్రియ మెళుకువలను అందరికీ నేర్పించారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ 'చుక్కపల్లి కిరణ్' గారికి తానాతో మంచి అనుబంధం వుందని, వారు ఇండియాలో థింక్ పేచెతో అరకు ప్రాంతంలోని గిరిజన ప్రజలకు చేస్తున్న సేవ చాలా గొప్పది అని చెప్పారు. కిరణ్‌గారు ఈరోజు తానాతో యోగా కార్యక్రమం చేపట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపి ముందు ముందు కూడ వారు గిరిజన ప్రాంతంలో చేస్తున్న సేవలో తానా చేయూత నిస్తుందని తెలిపారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, తానా కార్యవర్గ బృందం 'కిరణ్ చుక్కపల్లి' గారిని పుష్పగుచ్ఛం, దుశ్శాలువ మరియు సన్మాన పత్రికతో ఘనంగా సత్కరించారు. 'కిరణ్ చుక్కపల్లి' తానా వారికి ధన్యావాదాలు తెలియజేసి, ప్రత్యేకంగా రాజేష్ అడుసుమిల్లి గారు నేను ముందుగా అమెరికా రావడానికి సహకారం అందిచారని కృతజ్ఞతలు






తెలిపారు. తరువాత కొప్పెల్ హైస్కూల్ విద్యార్థులు థింక్ పేచె సంస్థతో కలసి పనిచేస్తున్న విద్యార్థులను సభకు పరిచెయం చేసి, ఇంత చిన్న వయసులో వారు చేస్తున్న సామాజిక అభినందించారు.




డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, కమ్యూనిటీ ఎట్ లార్జ్ సభ్యులు లోకేష్‌నాయుడు, ఫౌండేషన్ కోశాధికారి కాంత్ పోలవరపు, కోశాధికారి అశోక్ కొల్లా, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, వెంకట్ బొమ్మ, దిలీప్, లక్ష్మి పాలేటి, దీప్తి సూర్యదేవర, రాజేష్ చుక్కపల్లి, తానా డాలాస్ టీం తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంటా నుంచి డాలస్ రావడం ఆనందదాయకం అని, వారిని పుష్పగుచ్ఛం, దుశ్శాలువతో సత్కరించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ఇలా డాలస్ టీమ్ అందరితో కలసి ఇక్కడ కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందంగా వుందని, తానా టీమ్ అందరు కలసి 'One Team'లా చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా కార్యవర్గ బృందం శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, రాజేష్ అడుసుమిల్లి, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, వెంకట్ బొమ్మ, దిలీప్, సుధీర్ చింతమనేని, లక్ష్మి పాలేటి, దీప్తి సూర్యదేవర, రాజేష్ చుక్కపల్లి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. 'ట్రైన్ లైక్ ఏ హిమాలయన్ యోగి' కార్యక్రమం చేపట్టడానికి సహకరించిన వివిధ ప్రసార మాధ్యమాలకు, కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు తానా డాలాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు.



# TANA Summer Chess Camp

TANA Summer Camps off to a GREAT start with Chess Camp for Beginners!


Close to 100 kids have participated in our TANA Chess Camp for Beginner level and this camp will continue until August 02, 2022 (Every Tuesday).

Chess Camp was flagged off by our TANA President Anjaiah Chowdary Lavu. He had a very encouraging and positive interacting with the kids and inspired them into Chess world.

I would like to thank our TANA Community Service Coordinator Raja Kasukurthi, TANA Summer Camp team Yalavarthi Nayudamma Chowdary and Sudheer Narepalepu for coordinating and setting up the event for Kids.

We would like to recognize our Trainer- Shalvi Deshmukh who is an International FIDE Rated Player from Project Knowledge Chess Academy. Kids had an amazing session interacting with the trainer and TANA team. Shalvi had an amazing attitude and patience to work and teach the little ones.





# TANA AG FinTax Cricket Cup-2022 New England Region

**16** cricket teams, 22 volleyball teams and 8 throw ball teams participated in New England Tana sports Event.

Winners and Runners decided on June 18th and 19th week end. 350 to 400 people gathered to make the Tana Connecticut Sports event grand success.

Thanks to all Tana volunteers Jagadeesh Dirisala, Vamsi Anthula, Mukesh Rathore, Rajendra Pojolu, Devireddy Ravi Teja, Harshad Reddy Guntaka,Anil Kencha, Pavan Gummadi, Gokavarapu Dinesh, Mahesh Bollimuntha, Kiran Kondru, Hari Krishna Pokala, Sorav, Prince, Sreedhar Nadipeneni, Venkat Chintapalli, Harika and friends.

Thanks to sponsors Madhu Reddy, Deepak Sharma, Tarani Paruchuri (Spice Venue), Satyaathi (Blockbuster Beer), Paradise, Hexplora, Godavari and Cloud Matrix.

Special Thanks to Sridhar Aravpalli for the support.

Thanks to all chief Guests for joining us for Presentation Ceremony-






South Windsor Mayor - Liz Pendleton

Former south Windsor Mayor - Andy

Dr Anu Madhusudhan

Thanks to President Anjaiah Chowdary Lavu and TANA leadership for all the extended support. Special thanks to Shashank Yarlagadda National Sports Coordinator who came all the way from Mississippi to join us for the grand Celebration.





*Congratulations to all winners and Runners*

**Cricket**

| | |
|---|---|
| SWCC | Winners |
| Challengers | Runners |

**Volleyball Gold**

| | |
|---|---|
| Komban | Winners |
| Chariots | Runners |

**Volleyball Silver**

| | |
|---|---|
| Balayaa Warriors | Winners |
| Spartans | Runners |

**Throwball**

| | |
|---|---|
| Raizers | Winners |
| Blue Whales | Runners |







# CRICKET TOUNAMENT














# TANA Flag Football League

## *History In Making, New Traditions is Building!!*

We have successfully conducted our first TANA Flag Football League in Raleigh, NC (TANA Appalachian Region). Local kids had a great experience with sport and also our TANA- Telugu Association of North America collab work with Triangle Area Telugu Association of NC also attracted lots of positive vibes in the community. Our local middle and high school kids have created a great competitive atmosphere and successfully completed the tournament.

In this tournament we have witnessed many positive issues, where we have seen kids help each other out when a player gets hurt. We have seen arguments which were resolved by a quick shake hand right away, which shows the positive sportsmanship and maturity in our NexGen. These are times where we will see our NexGen positive vibes and maturity!

Around 55+ middle and high school kids have participated in our event. We have picked the teams and made it competitive for the kids. We have implemented a round robin series where every team had a fair and square chances to advance.












I would like to thank our esteemed TANA president Anjaiah Chowdary Lavu and TATA of NC president Rajesh Yarlagadda for inspiring and encouraging us to implement new ideas and programs for our NexGen.

First Place and second place teams were awarded with Trophies by TANA Raleigh Leadership and TATA leadership.

A special thanks to Vamshi Katta, Nagamalleswara Panchumarthi, Suresh Kakarla, Vinod Katragunta, Sarat Kommineni, Kiran Kakarlamudi, Kumar Challagolla, Akhina Murthi, Raj Kollipara, Sidha Konanki, Sridhar Goranti, Suneel Kolluru, all local leaders and volunteers for being very




instrumental in organizing this tournament.

I would like to congratulate and appreciate our entire TANA Appalachian Region and our Local TANA Raleigh Leaders.

Congratulations to the winners and the participants!










# ఏకో..... కొన్ని గుర్తొస్తున్నాయి

వంశీ

2

design: సత్యసుందరం

చలిలో సైతం చమట్లు పట్టేస్తున్నాయందరికీ. సీనియర్ డ్రైవరైన ఆ నరసింహ అరవొద్దంటా అందరికీ సైగలు చేస్తా, ఆ జీపు లైట్లార్పటంలేదు.

కాస్సేపలాగయ్యేక మమ్మల్నే చూస్తావున్న ఆ పులి అడుగులో అడుగేసుకుంటా ఆ గట్టు దిగెళ్లి పోతుంటే పిచ్చోళ్లలాగున్నాయి అందరి చూపులూ. ముందురు కదిలింది జీపు.

పదిహేనువందలమందిని తినేసిన మానీటరైన ఒక చిరుతపులిని, జిమ్ కార్బెట్ అనే బ్రిటిషరు ఆ రాత్రి దారుణంగా చంపేసిన కథ గుర్తొస్తుంది.

*

రెడీ అయిపోయిన ఆ ఉడెన్ సెట్ మా కప్ప గించిన ఆర్ట్ డైరెక్టర్ తరణి, షూటింగ్ జరుగుతు న్నప్పుడు సెట్‌లోనే వుండి డైరెక్టర్‌కేం కావాలో చూసుకో మంటా వాళ్ల తమ్ముడు భానుని అక్కడ పెట్టేసేసేక కారెక్కి మద్రాసెళ్లిపోయేడు. కానీ ఆ సెట్టు మొత్తం ఇంకా ఆరని పచ్చి చెక్కతో కట్టడం వల్ల చెద తెగ పట్టేయడంతో ప్రతి రాత్రీ దానికి రిపేర్లే.

ఆ సెట్ ఎక్స్‌టీరియర్‌ని కరెక్ట్ యాంగిల్లో తియ్యాలంటే బయటికొచ్చి ఆ రైట్లో ఉన్న ఒక చెట్టు దగ్గర కెమెరా పెట్టాలని చాలా సీన్లు తీశాక కానీ స్ట్రైకవ్వ లేదు మాకు.

సత్యనారాయణగారి కాంబినేషన్లో ఆర్టిస్టులంతా సీనియర్లవ్వడం వల్ల మేం షాట్ రెడీ చెప్పడం ఆలస్యం చాలా స్పీడుగా అయిపోతున్నాయి సీన్లు.

ఆ వేళ మధ్యాహ్నం ఒక డైలాగ్ చెపుతా ఆగి నన్ను పిల్చిన సత్యనారాయణగారు, "డైలాగులెవరు రాసేరయ్యా?" అన్నారు.

"ఇది మేటరాఫ్ ఫ్యాక్ట్ డైలాగున్న స్క్రిప్టు సార్. టెక్నికల్ ఫిల్మ్. అందుకే సీనియర్ రైటరెవర్ని పెట్ట లేదు," అన్నాను.

"డైలాగెవరు రాశారంటే ఇదంతా చదువుతా వేంటీ?"

"చెప్పడానికి ఇబ్బందిగా వుంటే పదాలు అటూ ఇటూ మార్చుకోండి."

"చెప్పడానికి బాగుండటంవల్లే అడిగానయ్యా ఎవరు రాశారూ అని?"

"నేనేనండీ."

"అవునా."

"ఆ పులిరాజు కామెడీ డైలాగ్స్ బాగోలేదు సార్. ఎవరన్నా కామెడీ రాసే మనిషి దొరికుంటే బాగుండ్ను," అంటుంటే నా మాటలు వింటూ నా కెదురైన రాళ్లపల్లితో, "ఏవో పరిస్థితుల వల్ల రాసేను గానీ, ఇంకెప్పుడూ రాయను. అసలు డైలాగ్ రాయడ మనేది ఒక క్రాఫ్ట్. నాటకాల మనిషి మీకు తెల్సు," అన్నాను.

విన్న రాళ్లపల్లి స్వామి నవ్వేడు.

"ఏవన్నా చేస్తానుగానీ ఇంకెప్పుడూ డైలాగ్ రాసే పని పెట్టుకోను."

నేను మాట్లాడుతున్నది అర్థం అయ్యీ కానట్టు ముఖం పెట్టిన రాళ్లపల్లి తనకిచ్చిన డైలాగ్ ప్రాక్టీసు చేసుకుంటూ ఆ చెక్క మెట్లు దిగెళ్లిపోతున్నాడు.

హేమ రాసిన పుస్తకం మీద ఎవరి పేరు వెయ్యాలి అని చర్చించుకునే సీన్లో చివరి సైలెంట్ షాట్‌లో కుర్రోడ్నీ కొత్తోడ్నీ అనుకోకుండా నేను చెప్పినట్టు చేసిన సీనియర్ నటుడు సత్యనారాయణ గారు, "కొంచెం వెర్రిబాగులోళ్లా నాతో ఫెర్‌ఫామ్ చేయించిన నువ్వు ఇప్పుడు చేసిన షాట్స్‌లో నేనే విలనన్నట్టు చెయ్యమన్నావేంటయ్యా?" అన్నారు.

అలాగే అనిపించేలా నవ్వినాయన, "నువ్వు తీసేది అక్కడక్కడా అర్థంగావటం లేదుగానీ ఈ సినిమా ఏదో బాగుండేలాగనిపిస్తుందయ్యా," అంటుంటే శరత్‌బాబు గారొచ్చేరు.

*

*సలలిత కలరుత స్వరనుత గతియుత గమకము తెలియకనే... కీరవాణీ చిలకల కలకల పాడలేదూ... మర్నాటినించీ ఈ పాట షూట్.*

అయితే ఫస్ట్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక ట్రాక్‌లో స్వరం, ఇంకో ట్రాక్‌లో హమ్మింగూ, మొత్తం ఇరవై నాలుగు బార్ల లెంగ్త్ పాడారు బాలుగారు. సెవెన్టీ టూ ఫ్రేమ్స్ కెమెరాతో మేజిక్ అవర్లో తీద్దామని అలా మ్యూజిక్ చేయించుకున్న నేను, ఆ పార్ట్‌ని సత్యనారాయణ, కార్తీక్‌ల మీద ఆ సాయంత్రమే షూట్ చేసిన మేం మర్నాటినించీ పాట మొదలెట్టేం.

డ్యాన్స్ మాస్టరొచ్చి అప్పుడు మంచుపల్లకీకి చేసిన ఆ తారరవేగానీ అతనికి పెద్ద పని చెప్పలేక పోతున్నాను. చాలావరకు డ్యాన్స్ మూవ్‌మెంట్స్ లేని షాట్స్ ప్లాన్ చేస్తూ చెట్ల కింద కూర్చున్న కొరియోగ్రఫీ గ్రూపుని అప్పుడప్పుడు మాత్రమే పిలుస్తున్నాను.

థర్డ్ బ్యాక్‌గ్రౌండ్‌లో వచ్చే ఫ్లూట్ డిలే బిట్ షూట్ చెయ్యడానికి మేకలు కావాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఒక నల్లమేక పిల్ల.

కమలహాసన్ హీరోగా నాతో సినిమా చేద్దామని విజయవాడనించొచ్చిన ఆ ముగ్గురు యంగ్ ప్రొడ్యూసర్స్‌లో ఒకడైన తమ్ముడు సత్యాన్ని ప్రొడక్షన్ చెయ్యడం ఎలాగో తెల్సుకొమ్మని ట్రైనింగ్ కోసం ఈ సినిమాకి పెట్టేను. సినిమా అంటే ఇంతా అంతా గానంత మోహం ఉన్న అతను చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నాడు.

ఏదో పన్లో ఉన్న అతన్ని ఇలా రమ్మని పిలిస్తే, పరుగెట్టుకుంటూ వచ్చేసి ఎందుకన్నట్టు చూసేడు.

" గంటలో ఒక ఏభై నల్లమేకలు కావాలి నాకు," అన్నాను.



ఆ(్రలేడీ నాతో బాగా చనువు పెరిగిన ఆ కామెడీ లక్షణాలు గల తమ్ముడు సత్యం, "ఇంత సడన్‌గా చెపితే ఎలాగ సార్?" అన్నాడు.

"ఆ షాట్ ఐడియా నాకిప్పుడే వచ్చింది తమ్ముడూ," అన్నాను.

"మేకలు గాబట్టి సరిపోయింది ఏనుగులు కావాలంటే ఎక్కడ్నించి తేవాలండీ?" అన్నాడు.

అప్పటికే లంచ్‌కి టైమవ్వడంతో బ్రేక్ చెప్పిన నేను ఆ తమ్ముడు సత్యాన్ని నాతోపాటు భోజనానికి కూర్చోబెట్టి, "ఒక జరిగిన కథ చెపుతాన్నీకు. బ్రిటన్‌లో జరిగిన ఒక ట్రూ స్టోరీ ఇది," అన్నాను.

"మీ పసలపూడిలో జరిగిందైతే వినడానికి బాగుంటది నాకు."

"తర్వాత అది కూడా చెపుతాగానీ, నేను తెమ్మన్న మేకలకి సంబంధించిన ఈ కథ ఇప్పుడు చెప్పబోతున్నాను విను."

"చెప్పండైతే," అంటా పులుసులో అన్నం కలుపు కుంటున్నాడు.

"ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ డైరెక్ట్ చేస్తున్న స్పెల్‌బౌండ్ అన్న సినిమా తాలూకు షూటింగ్ ఆస్ట్రేలియన్ ఎడారిలో జరుగుతుంది.

"ఆ మర్నాడు మధ్యాహ్నం ఎడారి నడిమధ్యలో ఎక్కడో గ్రెగరీపెక్, ఇంగ్రీడ్ బర్గ్మెన్‌ల మధ్య లవ్ సీన్ తియ్యాలి. రిచర్డ్ టోడ్ అన్న ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌ని పిల్చిన హిచ్‌కాక్ "రేపు మిట్టమధ్యాహ్నం తియ్యబోయే ఆ లవ్ సీన్‌కి చాలా ఫ్రెష్‌గా మంచు బిందువులు రాలుస్తున్న గులాబీ మొగ్గలగుచ్ఛం ఆ ఎడారి మధ్య లోకి పట్టుకురావాలి మీరు," అంటా చెప్తుంటే కళ్లు మూసుకుని వింటున్నాడా టోడ్.

"ఆ ఎడారి మధ్యలో మేం షూట్‌చేసే లొకేషన్‌కి రావడానికి హెలికాప్టర్‌లాంటివి వచ్చే అవకాశం లేదు. ఒక్క ఒంటెలు తప్ప జీపుల్లాంటివి కూడా వచ్చే ఛాన్సు లేదు. మరి మీరెలా తెస్తారో ఆ గులాబీ మొగ్గల గుచ్ఛం తీసుకురావాలి రేపు మధ్యాహ్నం అంటా ఆ హిచ్‌కాక్ మళ్లీ మళ్లీ చెప్పేటప్పటికి 'సరే' అన్నట్టు తలూపి వెళ్లిపోయాడా ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివైన రిచర్డ్ టోడ్.

"మర్నాడు మధ్యాహ్నం ఎండకి చింతనిప్పుల రజనులాగుంది మండిపోతున్న ఆ ఇసక. అలాంటి వాతావరణంలో ఒంటిమీదెళ్తున్న ప్రేయసి దగ్గరకి ఆ ఎడారిలో నానా అవస్థా పడతా లేస్తా వచ్చిన ఆ బీద ప్రియుడు మంచుబిందువుల్ని రాలుస్తున్న ఆ పూల గుచ్ఛం అందించేటప్పటికి అమాంతంగా అతని పాదాలమీద పడిపోయిందా అందాల సుందరి.

"షాట్ ప్లాన్ సినిమాటోగ్రాఫర్ జార్జ్ చార్న్స్ కి చెప్పి గొడుగు కింద నిలబడ్డ హిచ్‌కాక్‌కి, 'ఎక్స్‌క్యూజ్‌మీ సర్,' అన్న వాయిస్ వినబడింది.

"తల తిప్పి చూస్తే, మంచుబిందువుల్తో మిల మిలా మెరుస్తున్న లేత గులాబీమొగ్గల గుత్తిని అందిస్తా ఆ రిచర్డ్ టోడ్. అది చూసిన ఆ ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ నిజంగా స్పెల్‌బౌండ్ అయిపోయేరు.

"ఆ సంవత్సరం ఆస్కార్ అవార్డ్ ఆ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ రిచర్డ్ టోడ్‌కి వచ్చింది," అంటా



ఆపేటప్పటికి అదోలాగయిపోయిన తమ్ముడు సత్యం, "ఆ ఎడారిలో ఎలా తేగలిగాడండీ ఆ పూలగుత్తినీ?" అన్నాడు.

"అందుకే అతనికి ఆస్కారిచ్చేరు. గంట టైమిస్తున్నాను మేకల్ని తోలుకు రమ్మంటే ఇంత సడన్‌గా చెపితే ఎలాగంటన్నావ్?" అనేటప్పటికి పౌరుషం పొడుచుకొచ్చిన తమ్ముడు సత్యం తింటున్న అన్నం పళ్లెం ఆ చెట్టుకింద పారేసి దూసుకుంటూ వెళ్లి పోయినోడల్లా గంటలోపే పాతిక మేకల్ని తోలుకుంటూ వచ్చేసి, "ఇయ్యే దొరికినియ్యి మరి సర్దుకోండి," అన్నాడు.

సూర్యుడు కాస్త కిందకి దిగినా మంచి స్లోమోషన్ షాట్లొచ్చినియ్యి. అన్నింటికంటే చిన్న మేకపిల్ల షాట్ మా గొప్పగా వచ్చింది (ఆ తర్వాత సినిమా రిలీజయ్యాక వాళ్ల విజయవాడ థియేటర్లో అది చూసిన జనాలు చప్పట్లు కొట్టేసిన సంగతి ఈ తమ్ముడే వచ్చి చెప్పడం వేరే స్టోరీ అనుకోండి).

రాత్రి నన్నొచ్చి కల్సిన రఘు, "అసలా స్పెల్ బౌండ్ సినిమాలో అలాంటి సీన్ ఎక్కడుంది? దాని కథ వేరు కదా?" అన్నాడు.


నవ్వేసిన నేను, "ఆ సినిమా సంగతి నాకు తెల్సులే గానీ, కొత్తగా ఫీల్డ్‌లో కొచ్చిన ఆ తమ్ముడు సత్యాన్ని సరదాగా రెచ్చగొట్టడానికి ఇదంతా అల్లి చెబితే మొత్తానికి మేకల్ని తోలుకురాగలిగేడు గదా?" అంటా నవ్వేను.

ఆ రఘూ కూడా నవ్వేసి, "అసలా స్పెల్‌బౌండ్ పేరెందుకు గుర్తొచ్చింది నీకూ?" అన్నాడు.

"నేను చెప్పిందంతా విని ఆ తమ్ముడు స్పెల్ బౌండ్ అవ్వాలనిపించి," అన్నాను.

❇

మెస్ ఇన్‌ఛార్జ్ దినేష్‌రెడ్డి దగ్గరకొచ్చిన కుర్ర డ్రైవరు వెంకటరమణ తన చేతిలో ఉన్న కవర్లోంచి బాటిల్ తీసి కిటికీ గూట్లో పెట్టెళ్తుంటే, "ఆగరా," అంటా అక్కడున్న రెండు గాజుగ్లాసులు తీసిన ఆ రెడ్డి,



ఆ మందు బాటిల్ ఓపెన్ చేసి పోస్తుంటే, "నా ఫస్ట్ పెగ్ కొంచెం పెద్దది పొయ్యండి," అన్నాడు.

నవ్వుతా ఆడ్ని చూసిన దినేష్, "చూడ్డానికి కుర్రోడివేగానీ ఈ మేటర్‌లో వీర ముదురువిరా నువ్వు," అంటా ఆడు చెప్పినట్టే లార్జ్ పెగ్ పోసి అందించేడు గ్లాసు.

అర్జంటుగా ఆ ఫస్ట్ పెగ్ అవ్వగొట్టేసిన వెంకటరమణ, "ముదుర్ని అంటే మందు విషయంలో గాదండి... లేడీస్ విషయంలో. తిరపతిలో నేను చాలా బిజీ. కానీ పనిగట్టుకునొచ్చి మీ యూనిట్లో ఎందుకు చేరేనో చెప్పండి," అన్నాడు.

"ఒరే బచ్చా నాకొడకా! నాకు మెస్ మెయిన్‌టెయిన్ చెయ్యడం వచ్చు తప్ప, సోది చెప్పడం రాదురా," అంటా రెండో పెగ్ పొయ్యడం మొదలెట్టాడా రెడ్డి.

నవ్వేస్తా ఆ గ్లాసందుకున్న రమణ, "నాకు పులుసు. అదేనండీ వై. విజయ అంటే మహా పిచ్చి. ఆ పిచ్చితోనే మంగమ్మగారి మనవడు సినిమా అన్ని సార్లు చూసేను. ఆవిడగారు మీ సినిమాలో ఉందని తెలిసే ఈ యూనిట్లో జేరేను," అంటా ఆ సీసాలోది సగం లాగించేసినా కుర్ర డ్రైవరు రమణగాడు, "నా లైఫ్‌లో ఎప్పటికన్న ఆ పులుసుని నా సొంతం చేసేసుకోవాలి," అంటా శపథం చేసినట్టు అరిచేకా ఇంకో పెగ్ లాగించేసి, "అన్నట్టు పొద్దుటే ఆర్టిస్టు సత్య

నారాయణగార్ని మద్రాసులో డ్రాప్‌చేసి రావాలి,'' అనేసెళ్లిపోయేడు.

కాసేపయ్యాక ఈ సినిమా ప్రొడక్షన్ పనులన్నీ చూసిపెడ్తున్న నిర్మాతగారి ఫ్రెండయిన కొల్లి కరమ్ చంద్ అక్కడకొచ్చి, ఆవేళ వండిన కూరలు, పచ్చళ్లు రుచి చూసేక నా రూమ్‌కొచ్చేరు.

కుర్చీలాగి కూర్చోమని వచ్చిన మేటరేంటన్నాను.

కొంచెం కామెడీ మనిషైన ఆ చెందూగారు, "యూనిట్లో అంతా మందు కొట్టేస్తున్నారండీ ఒక్క మనం తప్ప,'' అంటా నవ్వి, "మన ప్రొడ్యూసర్ ప్రసాద్‌గారు ఇందాకే మద్రాసెళ్తా మీకీ విషయం గుర్తు చెయ్యమంటే వచ్చాను,'' అన్నారు.

"చెప్పండి,'' అన్నాను.

"రేపొద్దుట ఫైట్ షూటింగ్‌కి హయాత్ అనే ఫైట్ మేస్టరు దిగేడంట కదా మెడ్రాస్‌నించీ?... ఎట్టి పరిస్థితుల్లోనూ స్టిక్ ఫైట్ఒకటి పెట్టించమన్నారతనితో. అది చెప్పడానికే వచ్చేను,'' అన్నారు.

"ఈ విషయం ఆయన నాతో చెప్పేరు,'' అనేసి అతన్ని సాగనంపి వచ్చేను.



మర్నాడా స్టిక్ ఫైటయ్యాక ఆ తర్వాతిరోజు అడవిలో అన్వేషణ చేస్తున్న సుమతి అనే అమ్మాయిని అంతా కల్సి రేప్ చేసే సీను.

రేపట్నించి ఆ వేషం వెయ్యబోతున్న పొన్ని అనే ఆ తమిళ్ ఆర్టిస్ట్ గుర్తుకొచ్చింది.

ఆ మనిషిని నేను మొట్టమొదట చూసింది మా గురువు భారతీరాజా హీరోగా యాక్ట్ చేసిన కల్లుక్కుళ్ ఈరమ్ సిన్మాలో. మర్నాడా సీన్ షూటింగప్పుడు అదే మాటా పొన్నితో అంటే, 'అలాగా?' అంది అరవంలో.

చెట్టు కింద నిలబడి మొదలైన ఆ రేప్ సీన్ షూటింగ్ చూస్తున్న కుర్ర వెంకటరమణ, "ఈ సీను మా పులును మీద తీస్తే బాగుండేదిగదా,'' అంటున్నాడు.

పక్కనే ఉన్న డ్రైవర్ రెడ్డప్ప, "ఎవడన్నా హీరోయిన్‌కి ఫాన్స్ అవుతారు. నువ్వా పులుసుని పట్టుకున్నావేంట్రా మొగడా... థూ నీయమ్మ,'' అన్నాడు.

నవ్వేసిన రమణ, "ఆ పులుసుకి మామూలు ఫ్యాన్ని గాదెహె... పిచ్చి ఫ్యాన్ని,'' అంటా సీరియస్‌గా నవ్వేస్తున్నాడు.

*

నల్లటి బిన్నీ దుప్పట్లు కప్పుకుని పరుగెడ్తున్న ఆ ముగ్గురు మనుషుల్లో అసిస్టెంట్ కెమెరామెన్ లోకీ కూడా ఉన్నాడు.

నా దగ్గరకొచ్చినాడు, "ఒకోసారి ఈ వాసనొచ్చే దుప్పటి కప్పుకుని నన్ను పరిగెట్టమంటున్నారు. ఇంకోసారి ప్రొడక్షన్ బోయ్ చంద్రానీ, అప్పుడప్పుడూ ఆ డ్రైవరు వెంకటరమణగాడ్ని మారుస్తున్నారు. కారణమేంటి బాబూజీ?'' అన్నాడు.

నవ్వేసిన నేను, "హంతకుడు నీలా పొడుగ్గా ఉండే శరత్‌బాబా, ఆ చంద్రలాగుండే రాళ్లపల్లా, వెంకటరమణలాగుండే ఆ శుభలేఖ సుధాకరా?'' అన్న డౌటు జనానికి రావడానికి.

"అదా! ఐడియా బావుంది... బావుంది.''

"ఏం బాగుందో! రేపు సినిమా చూసే ఆడియన్సు మనకంటే ముదుర్లురా మియాఁ!'' అంటే

"మరే... మరే," అంటున్నాడటునించెళ్తున్న శివ.

"అలా మనుషుల్ని మారుస్తా ఆ ముసుగు మనుషుల పాసింగ్ షాట్స్ తియ్యడం అయ్యాక రఘు దగ్గరకెళ్లిన నేను శరత్‌బాబూ, వై. విజయా మంచెమీద కలుసుకునే సీన్ గురించి చెపితే విన్న రఘు ఇది రాత్రే తియ్యాలి వంశీ అన్నాడు.

"తీద్దాంకాని, పులిపులి అంటా గోల చేసేస్తున్నా రయ్యా మన జనాలూ," అన్నాను.

నవ్వేసిన రఘు, "మనం అలా భయపడ్తున్నాం గానీ... ఆ పులేం చెయ్యదు. ఏమోగానీ ఆ సీన్ నైట్ ఫర్ నైట్ చేస్తేనే బాగుంటది మరి," అన్నాడు.

*

'షూటింగ్‌కి వచ్చేవాడు వస్తాడు, పోయేవాడు పోతాడు' అనుకుంటా ఆ సీన్ ఆ రాత్రికే అనేసుకున్నాక నా దగ్గరకొచ్చిన రఘు, "టైము ఆరు దాటుతుంది. ఆర్టిస్టులు మంచెపైకెక్కడానికి ముందు అడవిలో వాళ్ల పాసింగ్ షాట్‌లాంటిదేమన్నా ఉందా?" అన్నాడు.

"ఉంది... చీకట్లో లాంతరు పట్టుకుని ఆ బాలాజీ నడుస్తుంటే అతని వెనకాల చేతిలో తుపాకీతో నల్లదుప్పటి కప్పుకుని వస్తుంటుందా వై విజయ" అన్నాను.

ఫిల్టర్లు మార్చిన ఆ లైట్ల ప్లేస్‌మెంట్స్ చెప్పడానికెళ్తుంటే ఎదురొచ్చిన కెమెరా అసిస్టెంట్ శ్యామ్‌తో "ట్వెంటీ ఫోరెయ్యి లెన్స్," అన్నాడు రఘు.

అప్పుడే వచ్చేసి కూర్చున్న శరత్‌బాబుగారి దగ్గర కెళ్లిన నేను, "అయ్యప్పమాల వేసేరు కదూ? పూజ అయిపోయిందా అప్పుడే?" అన్నాను.

నవ్వినాయన, "అయిన వెంటనే బయల్దేరి పోయాను," అన్నారు.

"మీరు లేకుండా రెండు మూడు పాసింగ్ షాట్స్ ఉన్నాయి స్వామీ!"

"పర్లేదు తియ్యండి వెయిట్ చేస్తాను," అంటూ నవ్వేరా శరత్‌బాబు స్వామి.

*

నల్లచీర కట్టుకుని, బోల్డంత అందంగా తయారైన ఆ వై. విజయ స్ప్రే చేసుకున్న పెర్‌ఫ్యూమ్ సెక్సీ వాసనేస్తుంది. ఆమె కూర్చునున్న ఆ అంబాసిడర్ అద్దాల్లోంచి చీకటి తప్ప ఇంకేం కనిపించడంలేదు.

ఆ అరణ్యం మధ్యలో కారు నడుపుతున్న కుర డ్రైవరు వెంకటరమణ తన సెక్సీరాణి అయిన ఆ పులుసునే రియర్ వ్యూ మిర్రర్లోంచి చూసుకుంటా ఏంటేంటో ఆలోచించుకుంటున్నాడు.

అన్నీ అలాంటి ఆలోచన్లే. అన్ని ఆలోచన్ల రంగూ నీలమే. ఇదే అడవిలో తీసిన ఖైదీ సినిమాలో 'రగులుతోంది మొగలి పొద' పాట గుర్తుకొచ్చేస్తుంది.

"షూటింగ్ స్పాట్ కెళ్లడానికింకా ఎంత టైమ్ పడ్తుందీ?" వెంకటరమణ్ని అడుగుతుంది వై.విజయ.

"అరగంట."

"జనమెవరూ కనిపించడంలేదేంటీ?"

"అరణ్యం మధ్యలో చీకటి, పులి తప్ప ఇంకెవరుంటారండీ?" అంటుండగా ఇంజన్లో పెద్ద సౌండేదో రావడంతో ఆగిపోయింది కారు.

వెళ్లి బోనెట్ ఎత్తి చూసొచ్చి సైలెంటుగా నిలబడిపోయిన వెంకటరమణతో, "ఏమయ్యిందీ?" అందా వై. విజయ.

"ఇంజన్లో ఏదో పెద్ద రిపేరు."

బయటికొచ్చి చుట్టూ చూస్తున్నామెకి గాలీ, చీకటి తప్ప ఇంకేం కనపడకపోయేటప్పటికి "ఇప్పుడేం చెయ్యాలీ?" అంది.

నవ్వుకుంటున్న ఆ వెంకటరమణ నిద్రలో జోగుతా సణుగుతున్నట్టు, "ఏం చెయ్యాలో నాకు తెల్సండీ," అంటున్నాడు.

ఆ తర్వాత అతను దగ్గరకొచ్చి ఏం చేసుండునో ఏం మాటాడుండునోగానీ, ఈలోగా వచ్చేసిన రెడ్డప్ప కార్లో దిగిన ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ రాజ్‌గోపాల్, ఆ వై. విజయ నెక్కించుకుని షూటింగ్ స్పాట్‌కి తీసుకుపోతే తన కారు రిపేరులో పడ్డ వెంకటరమణకి దగ్గర్లో వున్న పులి అరుపు వినిపించింది.

ఆ తర్వాత ఏమయ్యిందో ఏమోగానీ మర్నాడు

ఆ వెంకటరమణని చూళ్లేదు. ఎందుకంటే ఇచ్చిన డేట్లు అయిపోయిన కార్తీక్ ఆ రాత్రి మద్రాసు వెళ్లిపోడంతో, మిగతా రెండు సాంగులూ, సీన్లూ, క్లైమాక్స్ కోసం ఇంకో షెడ్యూల్ ప్లాన్ చేసుకువద్దాం అనుకుంటా ఈ షూటింగతటితో ఆపేసి మేం కూడా మద్రాసు బయల్దేరిపోయేం.

*

రెండు నెలలు దాటేసినియ్యి. పెట్టుకున్న హీరో బానే ఉన్నాడుగానీ, ఫైనాన్స్ దొరికేంత మార్కెట్టున్నవాడు కాకపోడంతో షూటింగాగింది. ఈలోగా ఎడిటింగ్ రూమ్‌కెళ్లిన నేను ఎడిటర్ అనిల్ మల్నాడ్‌తో కూర్చుని చేసినంతవరకూ రష్ మార్కింగ్ చేస్తుంటే సౌండ్ లేదంటా వాళ్లు చేసిన గోల ఇంతా అంతా గాదు.

ఎడిట్ చేసిన రెండు పాటల్ని ఇండస్ట్రీలో కొంత మంది చూసేరు.

విజయ రాఘవాచారి రోడ్లో కొత్తగా కట్టిన ఆ దేవీ శ్రీదేవి ప్రివ్యూ థియేటర్ ఓనర్సొచ్చి అల్లురామలింగయ్య, కైకాల సత్యనారాయణ. దాని ఓపెనింగ్ రోజున చూసిన పరిశ్రమలో కొందరు బాగున్నాయంటా మెచ్చుకున్నారు. భానుప్రియ చాలా గ్లామరస్‌గా ఉందనేటప్పటికి గ్లామర్ క్యారెక్టర్ గురించి అప్పుడు తను ఫోన్ చేసి మాటాడింది గుర్తుకొచ్చింది నాకు.




ఆవేళ ఆఫీస్‌కెళ్తే స్కూటరేసుకుని అక్కడికొచ్చిన ఎడిటర్ అనిల్ మల్నాడ్, "సౌండ్ లేకుండా తీసిన ఆ టాకీ మార్కింగ్‌కి చాలా అవస్థ అవుతుందిగదా ఈసారి షెడ్యూల్‌కి నాగరా పెట్టు వంశీ," అన్నాడు.

"తియ్యాల్సిన టాకీపార్టు పెద్దగాలేదు. ఈ సినిమాకిలా కానిచ్చేద్దాం," అంటే వాళ్ల కన్నడంలో ఏదో సణుక్కుంటా టీ తాగేసెళ్లిపోయేడు.

కాసేపున్నాక కారు దిగిన కామినేని ప్రసాద్‌గారు సరాసరి నా దగ్గరకొచ్చి, "ఎడిట్ చేసిన రెండు పాటలూ బానే హెల్ప్ చేసినియ్యండీ మనకీ," అన్నారు.

"ఏ రకంగానండీ ?" అన్నాను.

"ఫైనాన్స్ దొరికింది... అయితే ఆ కార్తీక్ డేట్లు దొరకడంలేదు. పైగా అతనికొక ఇది పట్టుకుంది."

"ఏంటదీ?"

"ఇది యాక్షన్ సినిమా. కానీ, హీరోయిన్‌కి ఇంపార్టెన్స్ పెరిగిపోతుందన్న ఫీలింగ్‌లో పడిపోయినట్టున్నాడు. డేట్లు చూసే అతని మేకప్‌మెన్ పద్మనాభన్ ఈ రకం సౌండొచ్చేలాగా మాట్లాడుతున్నాడు."

"అసలు కథే అలా రాయడం జరిగింది. స్పాట్‌లో మార్చడం, ఇంప్రొవైజ్ చెయ్యడంలాంటివేం చెయ్యడంలేదుగదాండీ?"

"కానీ వాళ్లలా అర్థం చేసుకోడంలేదు. ఆ మేకప్ పద్మనాభన్ అయితే చాలా రాజకీయం చేస్తున్నాడు."

"అయితే ఏం చేస్తారంటారాళ్లు?"

"ఏవో రెండూ, మూడేసి రోజులు తప్ప పెద్ద బంచ్‌గా ఒకేసారి ఇచ్చేలా లేడతని డేట్లు."

"అలాగే ఇవ్వనివ్వండి సర్దుకుందాం."

"అప్పుడా తలకోన ఫారెస్ట్‌కి వెళ్లలేం గదా?"

"రఘూ, నేనూ ఈ సిటీలోనే తిరిగి ఆ ఫారెస్ట్‌కి మేచింగ్ లొకేషన్స్ పట్టుకుంటాం ప్రసాద్‌గారూ."

"అదికాదండీ! క్లైమాక్సూ, పాటలూ ఇలా హెవీ వర్కుంది కదా?"

"అయినా పర్లేదు. అతనెన్నేసి రోజులిస్తే అన్ని పట్టుకురండి" అంటుంటే వచ్చిన విజయభాస్కర్ రెడ్డితోపాటు లోపలి గదిలోకెళ్లేరా ప్రసాదుగారు.

*

ఆ వెంకటేశ్వరరావు వ్యానేసుకుని బయల్దేరిన మేం బీసెంట్ నగర్లో థియొసాఫికల్ సొసైటీవేపు, గాంధీ మంటపం వెనకా, మణి మంగళం మల్లితోటల అవతలా, ఓల్డ్ మహాబలిపురం రోడ్డు వెనకా కల తిరుగుతుంటే ఆ తలకోన చిక్కటి అడవికి మ్యాచింగ్ లొకేషన్నెక్కడా కనపడ్డంలేదు.



చివరికి అణ్ణా యూనివర్సిటీ వెనకాలున్న బనియన్ ట్రీ చుట్టు పక్కల ప్రాంతం కొంచెం బానే అనిపించింది.

దాంట్లోనే కలతిరుగుతున్న రఘు, "మనం పెట్టే ప్రతి ఫ్రేములోనూ స్కై కట్ చేస్తే కాస్త మ్యాచ్ అయ్యే అవకాశం ఉంది," అంటున్నాడు.

దొరికిన కార్తీక్ రెండురోజుల్ని ఉపయోగించుకుంటా ఆ మర్రి చెట్టు చుట్టుపక్కల షూట్ పూర్తి చేసేం.

మళ్లీ గ్యాప్.

రికార్డింగ్ చెయ్యాల్సిన ఫిమేల్ సోలో ఒకటుంది. బ్యాక్‌గ్రౌండ్‌లో మేల్ వాయిస్ చాలా ఫోర్స్‌గా పై ఆక్టేవ్‌లో పాడే స్వరాలు.

రికార్డింగ్ డేట్సిచ్చిన కళ్యాణం, "ట్యూన్ కంపోజ్ చేసే టైమివ్వలేను. ఏదన్నా పాత ట్యూన్ తీసుకో," అన్నాడు.

"అంతకుముందెప్పుడో వాడని రాజా ట్యూన్స్‌లో చాలా మంచివి దొరకుతాయి నీకు," అంటా వెనకటికెప్పుడో అన్న బాలూగారి మాటలు గుర్తుకొచ్చిన నేను, ఇప్పుడు చనువు బాగా పెరిగింది గాబట్టి రాజాగారి కంపోజింగ్ రూమ్‌లో వున్న ఆ పాత ట్యూన్స్ క్యాసెట్లు ఇంటికి పట్టుకెళ్లి వినడం మొదలెట్టేను.

రాత్రీ, పగలూ వినగా వినగా ఒక ట్యూన్ బాగుంది. అది రాజాగారికి వినిపిస్తే, "ఇది కన్నడం కంపెనీకి చేసింది. వాళ్లు రిజెక్ట్ చేశారు," అన్నారు.

నా సిట్యువేషన్, బ్యాక్‌గ్రౌండ్స్ అరుపుల్లా పాడాల్సిన స్వరాల గురించి చెప్పేను.

"స్వరాలు ఎందుకలా పలకాలి? వాటితో నువ్వెలా షూట్ చేస్తావ్?" అన్నారు.

"ఆ స్వరాలు వచ్చినప్పుడల్లా హంతకుడు హీరోయిన్ని రేప్ చేసే ప్రయత్నం చేస్తాడు," అన్నాను.

"దానికి వెస్ట్రన్ మ్యూజిక్ వెయ్యొచ్చుగదా? స్వరాలెందుకూ?" అన్నారు.

"పక్షుల అరుపుల్లో రాగాల్ని అన్వేషించడానికి అడవిలోకొచ్చిన ఆ హీరోయిన్ని రేప్ చెయ్యడం. అలా చేస్తే బాగుంటది. పైగా కాస్త, క్లాసిక్ థాట్‌లా అనిపిస్తుందని అలా అనుకున్నాను," అన్నాను.

"బాగుంది ఐడియా... మరి బాలూ, జానకమ్మలకి పోగ్రాం చెప్పాడా కళ్యాణం?" అన్నారు.

"చెప్పేడు..." అనేటప్పటికి బ్యాక్‌గ్రౌండ్స్ రాయడంలో పడ్డారాయన.

సాయంత్రం రికార్డింగ్ టైము కొచ్చేసిన బాలూ ట్యూన్ మొత్తం విన్నాకా, "అయితే స్వరాలు పాడ్డం తప్ప సాహిత్యం లేదన్నమాట నాకు," అనుకుంటా బయటికొస్తుంటే అప్పుడే ఆగిన కార్లోంచి దిగిన జంధ్యాలగారు ఏదో టాపిక్‌తో ఆయన దగ్గరకొచ్చేరు.

కాసేపయ్యాకా జానకిగారు దిగడంతో లిరిక్ పేపరిచ్చేనావిడకి.

*ఇలలో కలిసే శిధిలాకాశమూ*
*కడదాకా జరిగేనా నా అన్వేషణా...*

వేటూరిగారు రాసింది మొత్తం చదివిన ఆవిడకి సిట్యుయేషన్ చెప్పి బయటికొచ్చేక ఆల్రెడీ ట్రేక్ రికార్డింగ్ ఇందాకే అయ్యింది గాబట్టి, మరి వాయిస్ మిక్సింగ్ మొదలైంది.

ఆ తర్వాత ఇదే ట్యూన్ అభినందన సినిమాలో ఉందని తెల్సింది. మరి రాజాగార్నడిగితే, "నాకు కన్నడవాళ్లు రిజెక్ట్ చేసిన ట్యూన్ అనే గుర్తు," అన్నారు?

రేపట్నుంచి షూట్ చెయ్యడం తప్ప ఇంకేం చెయ్యలేం అనుకుంటుండగా వచ్చిన ప్రొడ్యూసర్లు,

రఘు ఆ పాట విని, "భలేగుంది. దీన్ని తలకోన్ డీప్ ఫారెస్ట్‌లో చాలా గొప్పగా తియ్యొచ్చు. కానీ మనకున్న ప్రాబ్లమ్స్ ఎవరికి చెప్పుకోవాలి?" అన్నారు.

నగరానికి ఆ చివరున్న పోరూరు వెళ్లే దారిలో రెమీ టాల్కమ్ పౌడర్ ఫ్యాక్టరీ పక్కన చాలా పెద్ద మామిడితోట ఉంది.

"మనం చెయ్యడానికింక అదే గతి," అనుకుంటూ ఆ మర్నాటినుంచీ అందులో మొదలెట్టాం ఆ పాట షూట్.

బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌లో వస్తున్న ఆ స్వరాన్ని సింక్ చేస్తూ హంతకుడు రేప్ చేసే ప్రయత్నం చేసే షాట్స్ సింక్ చెయ్యలేకపోతున్నాడా ముసుగేసుకున్న ఆర్టిస్టు. 'ఎవరన్నా మేల్ డ్యాన్సరైతే భలేగుండేది. ఈ సినిమా రీమేక్ చెయ్యడం జరిగితే ఈసారలా ప్లాన్ చెయ్యాలి,' అనుకున్నాను.

దాని తర్వాత అదే మేంగో గార్డెన్‌లో... 'ఏకాంత వేళా... కౌగిట్లో, ఏకాంత సేవా ముచ్చట్లో....' అన్న సూపర్ హిట్ పాట షూటింగ్.

బ్యాక్‌గ్రౌండ్స్ మొత్తం డబుల్ ఎక్స్‌పోజర్స్. బోల్డంత పని రఘుకి. ఆ షాట్సన్నీ ఆ మేంగో తోపునాన్చి ఉన్న ఫిల్మ్ సెంటర్ ల్యాబ్ తాలూకు నల్లటి వేస్ట్ వాటర్ చెరువుల్లో చేస్తుంటే చాలా అద్భుతమైన పాటల్ని ఈ మామిడితోటల్లో చుట్టేస్తున్నామా అనిపించింది. ఇంకో భాషలోగానీ తియ్యడం జరిగితే ఇలా ఎట్టి పరిస్థితుల్లోనూ తియ్యకూడదు అని కూడా అనిపించింది.



ఈ పాటల తర్వాత ఇంటర్వెల్ సీనూ, క్లైమాక్స్ విన్న రఘు, "సినిమాలో చాలా మేజర్ వర్క్ ఈ మామిడితోటలో లాగించేస్తున్నామా?" అంటూ చాలా ఇదయిపోయేడు.

ఇవన్నీ ఎవరితోనూ చర్చించలేనివీ, పంచుకోలేనివీ అనుకుంటూ ఆ రాత్రి తెగ కలతిరుగుతూ ఉన్న నాకు ఎప్పటికో పట్టింది నిద్ర.

మళ్లీ ఎడిటింగ్ మొదలైంది. సైలెంట్ రష్‌ని మార్కింగ్ చెయ్యడానికి చాలా చిరాకుపడిపోతున్నాడా ఎడిటర్ అనిల్.

సుజాతలో డబ్బింగ్. ఫస్ట్ టైమ్ డబ్బింగ్ చెప్తున్న ఆ భానుప్రియ తప్ప, మిగతా ఆర్టిస్టులంతా పైలట్ ట్రేక్ లేకపోడంతో అవస్థలు పడ్తున్నారు. "డబ్బింగ్ చెప్పడానికి అంత దూరం నేను రాలేను. ఇక్కడెక్కడన్నా పెట్టండి," అనా సత్యనారాయణగారంటే సురేష్ మహల్లో పెట్టాం.

పొద్దుటే అన్న టైముకొచ్చేసినాయన ఒకటి రెండు డైలాగులు చెప్పాక మిగతాది చెప్పడానికి చాలా ఇరిటేటయిపోతా, "ఏం బడ్జెటయ్యా తొక్కలోదీ? నాగరా తీసేసి ఎంత తగ్గిస్తావు బడ్జెట్టు?" అంటూ అరిచినాయన, ఆ డబ్బింగు చెప్పినన్ని రోజులూ అలా చిరాకుపడతానే ఉన్నారు.

ఆయన వర్కయ్యేక, మళ్లీ సుజాత డబ్బింగ్ దియేటర్‌కి షిఫ్టింగు.

అందరిదీ అయిపోయాక ఇంత పెద్ద క్యారెక్టర్ ఫస్ట్ టైమ్ డబ్బింగ్ చెప్పబోతున్న ఆ మల్లిఖార్జునరావుకి మైక్ పెట్టించేను.

షూటింగప్పుడు వీళ్లందరూ చెప్పే డైలాగులు మహదేవరెడ్డి అనే అసిస్టెంట్ డైరెక్టర్‌తో టేప్ రికార్డర్‌లో రికార్డ్ చేయించేను.

డబ్బింగ్ చెప్పడానికొచ్చిన ఆర్టిస్టులు అప్పుడు చెప్పిన క్యాసెట్ విని చెపుతున్నారు. శరత్‌బాబు, రాళ్లపల్లి, దమ్ము అలాగే చెప్పేరు. వై. విజయకి చెప్పిన తారాకృష్ణ భార్య వాణీబాల కూడా అలాగే చెప్పింది. కానీ ఈ మల్లిఖార్జునరావు డైలాగ్ చెప్పిన క్యాసెట్లన్నీ ఎక్కడో మాయమైపోడంతో చెప్పలేక చాలా బెంబేలెత్తిపోవడం మొదలెట్టినతన్ని తెగ తిట్టేస్తున్నాను.

దాంతో తెగ కన్ఫ్యూజ్ అయిపోతా ఒక మూల కెళ్లి ఏడ్చేస్తున్నాడు. ఒకరోజు రాత్రయితే బాగా తాగేసి ఆత్మహత్య చేసుకోబోయేడంటా మల్లిఖార్జునరావు. నాకు తెల్సిందేంటంటే టేప్ రికార్డర్లో డైలాగులు రికార్డ్ చేసే ఆ మహదేవరెడ్డికీ మల్లిఖార్జునరావుకీ గొడవ లవ్వడంతో ఇతని క్యాసెట్లన్నీ ఎక్కడో దాచేశాడా మహదేవరెడ్డి. ఇక దాంతో మొదలయ్యినియ్యా కొత్త ఆర్టిస్టు మల్లిఖార్జురావు అవస్థలు.

సౌండ్ ఎఫెక్ట్స్ ఇచ్చే అణ్బు వచ్చి అప్పుడప్పుడు సినిమా చూస్తున్నాడు. పక్షుల అరుపులూ, బూట్ల చప్పుళ్లు, జీపు వెళ్లడం, రెండెడ్ల బళ్ల మువ్వలూ ఇలాంటి సౌండ్లన్నీ సపరేట్‌గా మైక్ పెట్టుకుని ఇస్తాడతను.

ఈ సినిమాలో గుంపులు గుంపులుగా పక్షులు అరుపులకి మిమిక్రీ ఆర్టిస్ట్ సాయిబాబాతో చెప్పిద్దాం అనిపించింది. అంతులేని కథలో తాళికట్టు శుభవేళ పాటలో ఎఫెక్ట్స్ అన్ని ఈ సాయిబాబా ఇచ్చినవే. ఇలా మిమిక్రీ చెయ్యడం హాబీ అయిన ఈయన అసలు పని ఇళయరాజాగారి ఆర్కెస్ట్రాలో రిథమ్ గిటార్ వాయించడం.

ఆయన్ని పిల్చి పక్షుల అరుపులన్నీ రకరకాల ఆక్టేవ్స్‌లో ఏడెనిమిది ట్రాకులు రికార్డ్ చేసి మిక్స్ చేయించేక, ఆ అణ్బూ వచ్చి తక్కిన సౌండ్లు రికార్డ్ చెయ్యడానికి వారం పైనే పట్టింది.

డబ్బింగ్ వాయిస్‌లూ అవీ రికార్డ్ చేస్తున్నప్పుడు రీల్సు చూస్తున్న డైనమిక్ సౌండ్ ఇంజనీర్ ఆ తమిళ్ లక్ష్మీనారాయణ, "ఈ సినిమాలో ఇళయరాజాకి చాలా పనుంది వంశీ," అన్నాడు.

"ఔను లక్ష్మీ," అన్నాను.

"లాస్ట్ ఫిల్మ్ సితార చూసే అంత ఎగ్జైట్ అయిన ఆయన ఈ సినిమా చూసి ఇంకా థ్రిల్లవుతారేమో గదా?" అన్నాడు.

పరమానందపడిపోతా వింటున్న నేను, "నా హోప్ కూడా అదే లక్ష్మీ," అన్నాను.

"ఆరార్ కోసం ఇళయరాజా షో వేయించుకు



చూస్తారు గదా... ఆయన రియాక్షనేంటో మన థియేటర్‌కొచ్చి నాకు చెప్పాలి వంశీ నువ్వు."

"అలాగలాగే లక్ష్మీ."

ఆయనీ సినిమా చూశాక ఇలాగలాక్కాకుండా ఫీలవుతారనుకుంటున్న నా రంగుల కలల్లో మరిన్ని రంగులు చేరినియ్యి. దాంతో రాత్రి పగలనకా కష్ట పడతా రీ రికార్డింగ్ ముందు తయారయ్యే ఆ డబుల్ పాజిటివ్ రెడీ చేస్తా ఇంకోపక్కనుంచి కళ్యాణం దగ్గర కెళ్లొస్తున్నాను.

*

ఆ ముగ్గురు యంగ్ ప్రొడ్యూసర్స్‌లో ఒకడైన తమ్ముడు సత్యం ఈ సినిమా ప్రొడక్షన్ పనుల్లో తిరుగుతా మధ్యమధ్యలో అవకాశమున్నప్పుడు నన్ను కలుస్తా వుంటే విజయవాడలో ఉంటున్న మిగతా ఇద్దరు అప్పుడప్పుడూ మాత్రంవచ్చి మీటవుతున్నారు నన్ను.

ఆ వేళ పొద్దుట పామ్‌గ్రోవ్ హోటల్‌లో దిగిన పి.వి. రవికిషోర్‌గారు నాకు ఫోన్ చేస్తే వాక్‌మెన్ అంత సైజు మినీటేప్ రికార్డర్ పట్టుకుని ఆయన దగ్గరకెళ్లేను.

ఆ పామ్‌గ్రోవ్‌లో ఇడ్లీ చాలా బాగుంటది. ఇద్దరం వెళ్లి తినేసొస్తుంటే అక్కడ కనిపించిన జంధ్యాలగారికి నమస్కారం పెట్టాం.

ఆయనలాగెళ్లిపోయేక, "ఈయన రాసుకునే పర్మనెంటు హోటలు ఇదేనంట... ఒక రూమ్ ఎప్పుడూ పర్మినెంట్‌గా ఉంటదంటగదా?" అన్నారు రవికిషోర్.

నవ్వేసిన నేను, "ఒకటిగాదు. ఒకప్పుడు నాలుగు రూమ్‌లు. ఒకో రూమ్‌లో డిస్కషన్‌కీ రెండేసి గంటలు చప్పునెళ్లేవారా జంధ్యాలగారు," అన్నాను.

"నిజమా!!!... ఆ రెండు గంటలకోసం రోజంతా ఆ రూముల్లో ఎదురుచూసేవారా డైరెక్టర్లు?"

"కాదు కిషోర్‌గారూ... ఆ రూములో పెట్టిన అసిస్టెంట్ డైరెక్టర్‌కి ఫలానా టైములో వస్తున్నానని జంధ్యాల కబురు చేస్తే అతనా డైరెక్టర్‌కి ఫోన్‌చేసి చెప్పేవాడు. అదో గొప్ప యోగం జంధ్యాలది," అంటా రికార్డయిన పాటలు వినిపిస్తే ఏకాంతవేళా, కీరవాణీ పాటలు ఒకటికి రెండుసార్లు విని, "నేను జాతకం చెప్తున్నాను చూడండి ఈ రెండు పాటలు గొప్పగా హిట్టవుతాయి. మిగతా రెండూ బానే ఉన్నాయను కోండీ... అన్నట్టు మన కథ గురించేవన్నా ఆలోచిస్తు న్నారా?" అన్నారు.

"ఎక్కడండీ! ఒక పనిలో బడితే ఇంకందులోనే. తొందర్లో ఇళయరాజాగారు ఆరార్ చెయ్యడానికి సిన్మా రెడీ చేస్తున్నాను. ఈ సినిమా మొత్తం ఆరార్ మయం," అన్నాను.

"మ్యూజిక్ ఇవ్వడం కోసం సినిమా చూసి నాయన ఫీలింగ్స్ మామూలుగా ఉండవేమోగదా అప్పుడు?"

"ఆయన జీవితంలో గొప్పగా ఆరార్ చేసిన సినిమాల్లో ఇదీ ఒకటవ్వాలి. పని మొదలెట్టే రోజు ఎప్పుడొస్తుందా అనేసి చాలా ఆత్రంగా ఎదురు చూస్తున్నానండీ," అన్న నాకు ఆ రాత్రి ఫోన్‌చేసిన కళ్యాణం, "రేపు మధ్యాహ్నం రాజాగారు చూడ బోతున్నారు థియేటర్ బుక్ చెయ్యండి. ఎల్లుండి మధ్యాహ్నంనించి మీ రీరికార్డింగ్ మొదలవుద్ది," అన్నాడు.

అంతే... ఇంక నా కాళ్లు భూమిమీద నిలబడ్డం లేదు. ఏవేవో కలలు, ఏంటేంటో ఆలోచన్లు. చాలా ఇదయిపోతున్న నా మనసులో ఒక్కసారి నిశ్శబ్దం.

ఒక సుదీర్ఘమైన ఉత్తరం ఆమెకోసం మిగిలింది.

ఎన్ని రోజులు, యుగాలు చదివినా ఆ ఉత్తరం పూర్తవదు.

దాని పేరు- నిశ్శబ్దం.

*

మర్నాడు సాయంత్రం హబిబుల్లా రోడ్డు సావిత్రి గారి ఇంటవతలున్న ఆ నడిగర సంఘం ప్రివ్యూ థియేటర్లో ప్రొజక్షను.

ఇళయరాజాగారు బయల్దేరేరంట అంటా ఆ కళ్యాణం ఫోన్ చేసేడో లేదో ఈయనిలా దిగిపోతే వెళ్లి కాళ్లకి నమస్కారం పెట్టేను.

నవ్వేసినాయన, "రెడీయా... మరి చూద్దామా?" అన్నారు.

ప్రొజక్షన్ మొదలైంది.

కటిక చీకటి, పరమ చల్లగా ఉన్న ఆ థియేటర్లో కూర్చుని ఆయన సిన్మా చూస్తుంటే ఎక్కడ రమ్మని పిలుస్తారా అని దగ్గర్లోనే కూర్చున్నాను.

ఒకటీ... రెండూ... మూడు... ఏడో రీల్లో ఇంటర్వెల్.

కాఫీ పట్టుకెళ్లేను. దాన్నందుకున్న ఆయన సితారప్పుడులాగ అభినందిస్తూ నన్ను పలకరించి తన పక్కనే కూర్చోబెట్టుకుంటారని చూస్తే, ఏం మాటాడ కుండా తాగేసిన ఖాళీ కప్పు కింద పెట్టేసేరు.

లైట్లారిపోయాక మళ్లీ సినిమా మొదలైంది.

దగ్గర్లోనే కూర్చున్న నాకు సినిమా చూస్తున్న ఆయన ఫీలింగ్సేంటో లాస్ట్ లో తెల్సుకుందామనేసి తెగ ఆత్రంగా ఉంది.

అలా ఆ సెకండాఫ్ రీల్సూ, క్లైమాక్సు అయి పోయాక వెనకాలే నడుస్తున్న నావైపు కూడా చూడ కుండా ఎదురొచ్చిన కళ్యాణానికి రేపు ఫుల్ ఆర్కెస్ట్రా అని చెప్పేశాక నా వైపు తలతిప్పి కూడా చూడకుండా కారెక్కి వెళ్లిపోతుంటే అదోలాగపోయిన్నాకు సుస్పష్టంగా తెల్సిపోయింది.

నేను తీసిన సినిమా ఆ ఇళయరాజాకి నచ్చ లేదు. ఇంకేం ఫోన్ చేస్తానా యంగ్ సౌండ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణకి???

*ఐపోలేదింకా...*

# ఋణగ్రస్తం

## పాపినేని శివశంకర్

దారిని పోతూ పోతుంటే
ఎన్నిసార్లో ఈ కుంట నా దప్పిక తీర్చింది
ఎప్పుడూ ఇందులో తట్టెడు పూడిక తీసింది లేదు
వేలసార్లు అన్నం ముందు కూర్చున్నా
నేల పలకమీద బీజాక్షరాలు దిద్దినవాడికి
మనసారా నమస్కరించింది లేదు
ఈ నది నా కోసమే ప్రవహిస్తుంది దయగా
ఇంత చక్కని చుక్కల పూలతోట
నన్ను చూసే గుబాళిస్తుంది
ఈ ఆకుపచ్చని గొడుగులన్నీ
నా తల మీదనే విచ్చుకొన్నాయి
కొమ్మలని చూసేటప్పుడు
కాండం గుర్తుకు రావాలి గదా
కాండాన్ని పరికించేటప్పుడు
మూలం జ్ఞప్తికి రావాలి గదా
వేల మైళ్ల జీవనయానంలో
కాలి కింద నేలతల్లిని తలుచుకోవాలి గదా
మట్టి లేనిదే మనిషి లేడని తెలుసు
అయినా
అన్నిటి నుంచీ స్వీకరించటమే తెలిసింది
ఎవరో అంటున్నారు నీరవంగా –
మరి ఇవ్వటం మాటేమిటి శివా!

నిజమే
ఏ నల్ల చీమనీ తొక్కలేదన్నదే తృప్తి
ఏ ప్రవాహాన్నీ విషపూరితం చెయ్యలేదు
ఎదటి కంటిలో ఎప్పుడూ పొడవలేదు
ఏ కన్నీటి చుక్కకీ కారణం కాలేదు
ఎందరో సమున్నత సాధకులు
అక్షర సరస్సులో ఈతలు నేర్పారు
అక్షరాల్లో అవనినీ ఆకాశాన్నీ చూపించారు
ఆకాశంలో అరణ్యాల్నీ అర్ణవాల్నీ దర్శింపజేశారు
కాళ్లకి మొక్కేలోపు కన్పించక దాటిపోయారు
దేని కోసం ఎప్పుడూ తపించకుండానే
ఈ అపార సంపద లభించింది
ఈ సమస్తానికీ ధన్యవాదాలు చెప్పటమొక్కటే
మిగిలిపోయింది

ఎవరో చెపుతున్నారు మౌనంగా–
శివా! ఓ శంకర్!
ఎప్పటికీ నువ్వు ఋణగ్రస్తుడివే



*పాపినేని శివశంకర్ మొదటి కథ కలుపుమొక్క 1977లో ప్రజాతంత్ర వారపత్రికలో అచ్చయ్యింది. మట్టిగుండె, సగం తెరిచిన తలుపు కథా సంపుటాలు, ఆరు కవితా సంపుటాలు, ఆరు విమర్శనా సంపుటాలు, ఒక పరిశోధనా గ్రంథం, ప్రాచీన పద్య విశ్లేషణా గ్రంథం ప్రచురించారు. విస్మృత కథకు ప్రధాన సంపాదకులు. రజనీగంధ కవితా సంపుటానికి 2016లో కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు లభించింది.*

కథ

# అద్దంలో జిన్నా

❋ దేవరకొండ బాలగంగాధర తిలక్



యం.ఏ. జిన్నా కోటు తొడుక్కొని అద్దం ముందు నుంచున్నాడు. అద్దంలో జిన్నా కనపడ్డాడు. అద్దంలో జిన్నా చాలా గొప్ప జిన్నాలా కనపడ్డాడు. అద్దంలో నిజానికి ఒక జిన్నా ఒక్కడే కనపడలేదు. జిన్నా వెనకాల ఎంతోమంది మహమ్మదీయులు వరసలు తీరి 'జిన్నాకీ జై' అంటు నిలబడ్డారు. అందరి లోనూ ఒక్కొక్క జిన్నా వున్నాడు. ప్రతి మహమ్మ దీయుడూ ఒక అద్దం. అద్దంలో జిన్నా, అంటే విశాలమూ, వివిధమూ అయిపోయిన జిన్నా. వెడల్పూ పొడుగూ విస్తరించి మరీ రసాస్యమూ, మరీ ప్రకటితము అయిపోయిన జిన్నా.

జిన్నా గొప్పవాడు. కోటు గుండీలు పెట్టు కుంటున్నాడు. 'పోర్టికోలో' కారు ఆగింది. ఆ కారు మీద జిన్నా తన గృహావరణం దాటి వీధిలోకి వెళతాడు. పత్రికా విలేఖరులూ, అనుయాయులూ, భక్తులూ, రాజకీయవేత్తలూ, పోర్టికో స్తంభాన్ని ఆనుకుని నుంచున్నారు. ఆతృతతో, నమ్రతతో నుంచున్నారు. తన్ను దర్శించటానికి వచ్చారు. అవి రంజాన్ రోజులు కాబట్టి! తన్ను దర్శించడంలో మహత్తు వుంది. ఒక జగత్తు వుంది. తాను కోటు గుండీలు పెట్టుకునే సామాన్య ప్రాణి కాడు. తాను వారిలో అవ్యక్తంగా వున్న ఒక ఆశ. తన వ్యక్తతలో వాళ్లందరూ మడతలు పడిపోయిన ఒక అవ్యక్తత.

తానొక రూపం కాదు. ఒక చిత్రం కాదు. ఒక విచిత్రం కాదు. తానొక పెద్దవయస్సు. తానొక పెద్ద భావం. మనసు కండరాలకన్నా కోటు గుండీలకన్నా పెద్దది. గొప్పది. ఆ మనస్సు తనలో వుంది. ఆ మనస్సు తనలో పెద్ద కాంతిలా వుంది. ఆ మనస్సు పరమాణువులా వుంది. తన చుట్టూ వలయాలు కల్పించుకుంటూ శక్తినీ, కదలికనీ ప్రేరేపిస్తుంది. ఆ కదలికలో కోటి మనస్సులలో వుండే కోటి పరమాణు వుల్ని తాకుతుంది. తన మనస్సు రథికుడు. ఆ మనస్సు సృష్టించిన భావం ఒక రథం. ఆ రథాన్ని తాను నడిపిస్తున్నాడు. మహమ్మదీయులందరూ ఆ రథచక్రాలకి కట్టబడి వున్నారు. ఆ రథం అతివేగంతో నడుస్తుంది. వేగం రథంతో నడవలేదు. పంజాబ్, సింధు, బెలూచిస్తాన్, బెంగాల్, అస్సాం భూముల మీద ఆ రథం నడుస్తుంది. ఆ చప్పుడుకి కాబూరు కైబరు కనుమలు ప్రతిధ్వనిస్తాయి. కైలాసం మీద మహేశ్వరుడికి బదులుగా 'అల్లా'ని తాను ప్రతి ష్ఠిస్తాడు. తన రథం వెనక మహమ్మదీయులందరూ వస్తారు. ఎందుకు వస్తారో వారికి తెలియదు. తెలిసికుంటే ఎవరూ ఏ విషయం ఏమీ చేయరు. అజ్ఞానం క్రియకీ కర్మకీ కారణం. జ్ఞానం సమాధికీ విధానానికి కారణం. ఆ అజ్ఞానాన్ని తను భద్రంగా కాపాడుతాడు. ఆ అజ్ఞానాన్ని తను భ్రమలతో, ఆశ లతో పోషిస్తాడు.

తన మనస్సు తన భావాన్ని నిజానికి నమ్మలేదు. తనలో వుండే అధికార వాంఛ నిజానికి ఆ భావాన్ని తయారుచేసి ఇతరుల్ని నమ్మమంది. తానే నమ్మి నట్టుగా నమ్మించింది. తాను నమ్మినట్టుగా వుండి పోవడం వలన ఒక్కొక్కసారి తాను నమ్మేశాడు. అలా




*1 ఆగస్టు 1921న పశ్చిమ గోదావరిజిల్లా తణుకు దగ్గరలోని మండపాకలో జన్మించిన దేవరకొండ బాలగంగాధర తిలక్ 20 ఏళ్లకే తొలి కవిత (నా కవిత్వం) రాశారు. ఆయన మరణించిన రెండేళ్లకుగానీ కవిత, కథాసంపుటాలు వెలువడలేదు. అమృతం కురిసిన రాత్రి కవితా సంపుటి యాభై సంవత్సరాలుగా తెలుగు సాహితీ ప్రపంచానికి అమృత ధారలను అందిస్తూనే ఉంది. అనేక పునర్ముద్రణలు పొందింది. ఈ కవితాసంపుటికి 1970లో తిలక్ మరణానంతరం కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. ఆయన రాసిన కవితలన్నీ కలిపి డెబ్బైలోపే ఉంటాయి. కథలు ముప్పై ఒకటికి మించి లేవు. కొన్ని గేయాలు, నాటికలు, నాటకాలు కూడా రాశారు. 'ఊరి చివర ఇల్లు' కథ 'కమలతో నా ప్రయాణం' సినిమాగా తీసారు. తిలక్ 45 ఏళ్లకే వెళ్లిపోవటం తెలుగు సాహిత్యానికి తీరని లోటు. 1 జులై 1966న మరణించారు.*

నమ్మకపోతే పదికోట్ల జండాలమీద పదికోట్ల అర్ధ చంద్రరేఖ లెగరవు. పదికోట్లమంది యొక్క ఇరవైకోట్ల కళ్లల్లోని భక్తినీ, విశ్వాసాన్నీ తాను చూరగొనలేడు. తనకే కాదు, స్వార్థం అందరికీ వుంటుంది. హిట్లర్, చర్చిల్, నెహ్రూ, గాంధీ- అందరికీ వుంటుందను కున్నాడు జిన్నా. గాంధీ, నెహ్రూ తనలాగే అద్దంలో చూసుకుంటారు. సంతృప్తి పడతారు. తన స్వార్థం గొప్పది. తన స్వార్థం పవిత్రమైనది. తన స్వార్థం లేనిదే తాను ఏమీకాడు. తాను ఏమీ కాకపోతే ముస్లిం జగత్తు అంతా ఏమీకాదు. అర్థం లేనిదైపోతుంది. ఆకృతి లేనిదైపోతుంది. ఆశ లేనిదైపోతుంది. అబద్ధమై పోతుంది. ఆవిరైపోతుంది.

జిన్నా కోటు గుండీలు పెట్టుకున్నాడు. పోర్టికో లోకి వచ్చాడు. జనం పాయలుగా విచ్చిపోయారు. జనం మిణుగురుల్లా ముడుచుకుపోయారు. నీటి మీద వేసిన తారాజువ్వలా జిన్నా ముందుకు సాగి పోయాడు. పైన అనంతమైన ఆకాశం వుంది. కింద ఎక్కడికో పరచుకున్న భూమి వుంది.

జిన్నా ఆకాశం అంచుకీ, భూమి చివరికీ వ్యాపించాడు. జిన్నాలో 'అధికారం' గాలిలో కలసి చెట్లల్లో పచ్చదనంగా మబ్బులలోని నీలిమలా అయిపోయింది. దూరంగా వేలకొలది మహమ్మ దీయులు తన కారు చూసి చేయెత్తి సలాము చేశారు.




వాళ్ల కళ్లు తనని చూడగానే జిగేలుమని మెరిశాయి. వాళ్ల కళ్లు ప్రకాశించాయి. వాళ్ల కళ్లు ఎర్రపడ్డాయి. వాళ్లలోని తన భావం విద్యుత్తుతో చేసిన కొరడాలాగ ఒక చరుపు చరిచింది. వాళ్లు పరిసరాల్నీ, నీతినీ దేహాన్నీ సర్వాన్నీ మరిచిపోయారు. వాళ్లు తన 'భావం' అయిపోయారు. వాళ్లు జలపాతం వంటి తన భావంతో మోదబడ్డారు. కల్లు వంటి తన భావంతో నింపబడ్డారు. కత్తులూ కర్రలూ పైకి తీశారు. జిన్నా కారు వీధిమలుపు తిరిగింది. తన వెనక కోటి మనస్సులు మలుపు తిరిగాయి. యావత్తు దేశం యొక్క భవిష్యత్తు మలుపు తిరిగింది.

జిన్నా తన కారు మీద తిరిగి వస్తున్నాడు. రోడ్ల మీద రక్తం కనపడింది. రక్తం పక్కన శవాలు కన పడ్డాయి. గాజుగుడ్ల శవాలు చేష్ట వికృతీలేని శవాలు కనపడ్డాయి. శవాల పక్క తన 'భావం' కనపడింది. జిన్నా ఉలిక్కిపడ్డాడు. జిన్నా తన కోటుగుండీలు సరి చేసుకున్నాడు. ఉలిక్కిపడిన జిన్నాలో రక్తం చల్ల బడింది. రక్తం నల్లబడింది. ఎదురుగా రోడ్ల మీద మానవుల రక్తం వుంది. హిందువుల రక్తం వుంది. ముస్లిముల రక్తం వుంది. ఆ రక్తంలో ఎర్రకణాలు చచ్చిపోయాయి. ఆ రక్తంలో రక్తం యొక్క గుణం పోయింది. ఆ రక్తానికి ఏ జాతీ ఏ నీతీ లేదు. ఏ భేదమూ లేదు. ఆ రక్తం మనిషికన్న గొప్పది. మనసు కన్న గొప్పది. ఆ రక్తం ఒక పెద్ద నిజం. ఆ రక్తం ప్రపంచమంతా మానవులకిందా సింహాల కిందా బల్లుల కిందా గొర్రెల కిందా హిందువుల కిందా ముస్లిముల కిందా అనేక రూపాలు ధరించింది. ఆ రక్తం ఒక పరమ సత్యాన్ని చాటుతోంది. ఆ రక్తం ఒక పెద్ద అమాయకత్వం. ఆ రక్తం ఒక పెద్ద కరుణ. ఆ రక్తం ఒక ఆర్తనాదం. ఆ రక్తం మానవుడు నీరసత్వాన్నీ బుద్బుదత్వాన్నీ తెలుపుతోంది. ఆ రక్తం మానవుడి పవిత్రతనీ, మానవుడి మానవత్వాన్నీ తెలుపుతోంది.

అనేకమంది రక్తం అది. అనేకులు తమకి తెలియకుండానే చచ్చిపోయారు. చచ్చిపోతామను కోకుండా చచ్చిపోయారు, చంపబడ్డారు. పిల్లలూ తల్లులూ వృద్ధులూ. విరిగిన కాళ్లు, పొడిచిన కళ్లూ,

పేగులూ మాంసమూ అందరూ ఆరిపోయిన ప్రమిదలలా, ఆడుకుని పారవేసిన మట్టిబొమ్మలులా వున్నారు. అందరూ అరుస్తూ చచ్చిపోయారు. చచ్చిపోయినా అరుపులు వినబడుతున్నాయి. అరుపులు దిక్కుల్ని చీలుస్తున్నాయి. ఆ అరుపులు గుండెల్ని చీలుస్తున్నాయి. ఆ అరుపులు పోలీసులని మాత్రం చీల్చడం లేదు.

జిన్నా కారు మలబారు హిల్సువైపు వెళ్లసాగింది. కారు వెనకనే అరుపులు వెంబడించాయి. కారును వెంబడిస్తూ రక్తం ప్రవహించింది. కారులో జిన్నా వున్నాడు. జిన్నా చాలా గొప్పవాడు. జిన్నా తన భావాన్ని వెంబడిస్తున్నాడు. డ్రైవరు అతివేగంగా కారు నడుపుతున్నాడు. జిన్నా చేతిలో వార్తాపత్రిక వుంది. వార్తాపత్రికలో ఇలా వుంది:

'కలకత్తాలో రెండువేల మంది మరణం.'

వార్తాపత్రిక కలకత్తా అయిపోయింది. వార్తా పత్రికలో కలకత్తా వీధులూ గల్లీలూ కనపడ్డాయి. పిచ్చిగా మత్తుగా రేగిన జుట్టుతో ఒకరినొకరు ఆ వీధుల్లో పొడుచుకుంటున్నారు. ఒక భావం కోసం పొడుచుకుంటున్నారు. ఒక మాట కోసం పొడుచుకుంటున్నారు. ఒక మాట కోసం మాటలు మాటల్నీ పొడుచుకోవు. ఒక మాటకోసం మనుష్యులు మనుష్యుల్ని పొడుచుకుంటున్నారు. మాటలు చచ్చిపోవు. మనుష్యులు చచ్చిపోతారు. మనిషి మాటని సృష్టించాడు. మాట మనిషిని బంధించింది.

కలకత్తా, లక్నో, అలహాబాద్, అహమ్మదాబాద్, బొంబాయి, పంజాబ్ ప్రతీ నగరంలో, ప్రతీ వీధిలో గల్లీలో తాను నిల్చున్నట్టు, ఎవరినో పొడిచినట్టు, ఎవరి చేతనో పొడవబడుతున్నట్టు ఊహించుకున్నాడు జిన్నా. అతని క్రాపు రేగింది. అతని కోటు గుండీలు వదులైయ్యాయి. అతను దోషిలా బాధపడ్డాడు. మనిషిలా జాలిపడ్డాడు. సంఘంలా జలదరించాడు. విశ్వంలా విస్తుపోయాడు. తన భావం కోసం ఇంత ఘోరం జరిగింది. తనని లోకం అంతా చూస్తోంది. ప్రజలందరు ప్రశ్నిస్తున్నారు. చరిత్ర తన కోటు గుండీలు విప్పి తన లోపల పరీక్షిస్తుంది. కొందరు తనని శిక్షించారు. తనని ఖండఖండలుగా చీల్చివేశారు. కొందరు తనని హేళన చేశారు. తన కోటు తనకి తిరగేసి తొడిగారు. కొందరు తనని పొడిచారు. పూలమాలలు వేశారు.

'అల్లాహో అక్బర్' అన్నారు.

వరండా ముందు కారు ఆగింది. రాజకీయ వేత్తలూ, భక్తులూ, పత్రికా విలేఖరులూ స్తంభాల్ని అనుకున్న స్తంభాల్లా వున్నారు. వాళ్ల కళ్లలో కంగారు వుంది. చీకాకు వుంది. ప్రశ్న వుంది. 'నీ భావం మిమ్మల్ని ఎక్కడకు తీసుకువెళ్లింది? తీసుకు వెళుతుంది? ఈ రక్తపాతానికీ నీ భావానికీ సంబంధం ఏమిటి? అమాయకంగా సుఖంగా వెళ్లే మా కుటుంబాలలో ఈ హఠాత్ మృత్యువూ భయమూ ఎన్నాళ్లని భరించం?'

ఆ ప్రశ్న వాళ్ల కళ్లలో పెద్ద మౌనంగా వుంది. ఆ మౌనం భయంకరమైన శబ్దంలా వుంది. చచ్చిన జీవుల మౌనం. వాళ్ల భార్యల చచ్చీ చావని ప్రాణాల మౌనం ఆ వరండాలో పోర్టికోలో పేరుకుంది. ఆ మౌనం ఎలుగుబంటిలా కూర్చుంది. పులిలాగ పంజా చరిచింది.

ఒక భావంతో పదికోట్లమందిని ఒకటిగా చేశాడు. ఒక భావంతో పదికోట్ల మందిని ముప్పైకోట్ల జనం నుండి వేరు చేశాడు. అందరూ ఇదే చేస్తారు. రాజకీయవేత్తల పని వేరు చేయడం. ఒక జాతి అంటే తక్కిన మానవ సంఘంతో వేరుపడిన ఒక సమూహం అన్నమాట. ఎంత బాగా వేరుచేస్తే అంత పెద్ద నాయకుడౌతాడు. ఫాసిజం అని ఒక దేశం వేరు పడింది. మరొక ఇజం అని ఇంకో దేశం వేరుపడింది. మతం, నీతి, విజ్ఞానమూ మనిషి మనిషినీ వేరు చేస్తున్నాయి. నక్షత్రాన్నీ నక్షత్రాన్నీ వేరు చేస్తున్నాయి. పువ్వునీ పువ్వురేకుల్నీ వేరు చేస్తున్నాయి. గుండెకీ గుండెకీ మధ్య ఒక అగాధం తను సృష్టించాడు. ఆ అగాధాన్ని తానిప్పుడు దాటలేడు; పూడ్చలేడు. నిజానికి ఆ అగాధంలోనే తానున్నాడు.

జిన్నా అద్దం ముందు నుంచున్నాడు. జిన్నా కోటు గుండీలు విప్పుకుంటున్నాడు. అద్దంలో మరొక జిన్నా కనపడ్డాడు. అద్దంలో జిన్నా ఇదివరకులాగే గొప్పవాడు. చాలా గొప్పవాడు. అద్దంలో జిన్నా

అందరిలోనూ జిన్నా! కోటు విప్పుకుని చొక్కా విప్పుకున్నాడు. జిన్నా ఉలిక్కిపడ్డాడు. అద్దంలో జిన్నా గుండెమీద రక్తపు మరక కనపడింది.

"ఆయా," అని పిలిచాడు.

"నా గుండె మీద ఈ రక్తం ఏమిటి?" అన్నాడు.

"నాకు ఏం కనపడటం లేదు," అంది ఆయా.

కానీ రక్తపు మరక ఉంది. అక్కడ ఆ గుండె మీద ఆయాకి కనపడలేదు తనకి కనపడింది. అది ఒక నిజం! అది ఒక ఛాలెంజి! ఆ రక్తపు మరక ఇలా అంది, 'నీ భావం అబద్ధం, నీ భావం అనవసరం. తనే నిజం,' అంది. భావం కన్నా, మనుష్యుల కన్నా, ప్రభుత్వాలకన్నా సిద్ధాంతాలకన్నా తనే నిజం అంది. తనకోసమే ఇవన్నీ అంది. ఆ రక్తపుమరకను చూశాడు. తిరిగి జిన్నా కళ్లు మూసుకున్నాడు.

అతని మనస్సుకి అతని మనస్సు కనపడింది. ఆ మనస్సులో ఒక పెద్ద విద్యుత్తు వుంది. అల్లిబిల్లిగా అల్లుకున్న తీగలు వున్నాయి. చక్రాలు గిర్రున తిరుగుతున్న డైనమో వుంది. మనిషిలో వుండే 'అహం' అది. నరుడి పతనానికీ, ఔన్నత్యానికీ, పరిశ్రమకి, పరిణామానికి కారణభూతమైన మూల శక్తి అది. అలెగ్జాండరునీ, గజనీనీ, నాదిర్షానీ, సముద్రాలూ, భూములూ, పర్వతాలూ దాటించిన బలీయ స్వభావం అది. జిన్నా మనసులో వున్న భయంకర పరమాణువుని చూసి ఇలా అన్నాడు.

"నీ భావం నాకు వద్దు. నీ భావం అనేకమందిని చంపింది. నీ భావం అబద్ధం. కృత్రిమం. నిజమైనా నాకు వద్దు. నేను అందరితోనూ నిజం చెప్పేస్తాను. నాకు అలసట కలుగుతోంది. ఇంక నాకు శాంతి కావాలి, నాకు మైత్రి కావాలి."

పరమాణువుకు కోపం వచ్చింది. 'అహం' ఎర్రగా ఎదురు తిరిగింది. డైనమో చక్రాలు గిర్రున తిరిగాయి. తీగలు టకటకమని కదిలాయి. మనస్సు అంతా భరింపరాని వేడితో మంటతో నిండిపోయింది. జిన్నా హడలిపోయాడు. తల వంచాడు.

జిన్నా కళ్లు తెరిచాడు. ఒక అబద్ధాన్ని నిజం అని చెప్పి నమ్మించవచ్చు. తర్వాత ఆ అబద్ధం అబద్ధమేనన్రోయ్ అని చెప్పినా ఎవరూ నమ్మరు. ఇంక దారిలేదు. నాయకుడెప్పుడూ నాయకుడుగానే వుండాలి. అలా వుండకపోతే నాయకుడినే చంపేస్తారు. సాంఘిక మతపరమైన ఒక మూర్ఖతను తాను పురిగొల్పాడు. ఆ మూర్ఖతకి తానూ తల ఒగ్గాలి చివరికి. నాయకుడు అజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి. అజ్ఞానం బలమైనది. జ్ఞానం చురుకైనది.

పత్రికా విలేఖరులు కిటికీల దగ్గర మూగి 'సందేశం' ఇమ్మని ప్రార్థించారు. సంతృప్తి లేని ధీమాతో, అసహజమైన చిరునవ్వుతో జిన్నా ఇలా అన్నాడు: "నా భావం నశించదు. నా భావాన్ని రథంలా పరుగెత్తించండి."

రథం పరుగెత్తింది. బెలూచిస్థాన్, పంజాబ్, బెంగాల్, అస్సాం భూముల మీద రథం పరుగెత్తింది. జిన్నా అద్దంలో చూసుకున్నాడు. అద్దంలో జిన్నా చాలా గొప్పవాడు. తన వెనకాల పదికోట్లమంది మహమ్మదీయులున్నారు. పదికోట్లమంది మహమ్మదీయుల మనస్సుల్లో తన భావం విద్యుత్తులా మెరిసింది. వానలా కురిసింది. కొండగుహలా ప్రతిధ్వనించింది. తానొక ప్రాణి కాదు. చిత్రం కాదు. విచిత్రం కాదు. ఒక మనస్సు.

"ఆయా," అని పిలిచాడు జిన్నా.

"చిత్తం ప్రభూ," అంది ఆయా.

"ఎవరివి ఈ అరుపులు? ఏమిటి యీ గదిలో నన్ను చుట్టబెట్టుకుంటున్నాయి?" అని అడిగాడు.

ఆయా మాట్లాడ్లేదు.

జిన్నా అద్దంలో తన గుండెని చూశాడు. మళ్లీ "ఆయా," అన్నాడు.

"చిత్తం ప్రభూ," అంది ఆయా.

"ఈ రక్తపు మరకను చెరిపెయ్యి," అన్నాడు గుండెను చూపిస్తూ.

"అది చెరగదు ప్రభూ," అంది ఆయా

జిన్నా ఉలిక్కిపడ్డాడు.

"చెరగదా?" అని తిరిగి ప్రశ్నించాడు.

తొందరగా కోటు తొడుక్కున్నాడు. కోటు గుండీలు పెట్టుకున్నాడు. అద్దంలో జిన్నా కనపడ్డాడు. అద్దంలో జిన్నా చాలా గొప్పవాడు. చాలా గొప్పవాడి కన్నా గొప్పవాడు. జిన్నా వెనక పదికోట్లమంది మహమ్మదీయులు. ఇరవైకోట్ల కళ్లల్లో... ❁

శ్రీ అట్లూరి & జలపతి

# భారీ పారితోషికాలు... సీనియర్లు కూడా సై

పేరుకు మాత్రమే వాళ్లు సీనియర్లు, రెమ్యూనరేషన్ విషయంలో కాదు. ఆ నలుగురు సీనియర్లకు ఆకాశమంత క్రేజ్ ఉన్న మాట వాస్తవమే. కానీ పారితోషికం విషయంలో మాత్రం ప్రభాస్, మహేష్, పవన్‌లాంటి స్టార్స్‌తో వీళ్లు అస్సలు పోటీపడరు. పడలేరు. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో, సీనియర్లు కూడా భారీ పారితోషికానికి సై అంటున్నారు. నాన్-థియేట్రికల్ రేట్లు పెరగడంతో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తమ రేట్లను సవరించారు.



బాలకృష్ణనే తీసుకుంటే... ఈ హీరో ఈమధ్య కాలంలో తన పారితోషికాన్ని బాగా పెంచాడు. మొన్నటి వరకు 10 కోట్ల లోపు రెమ్యూనరేషన్ తీసుకునే ఈ హీరో, ఇప్పుడు తన రేటును రెండంకెలకు చేర్చాడు. ప్రస్తుతం అటుఇటుగా ఒక్కో సినిమాకు 13 కోట్లు తీసుకుంటున్నాడట బాలయ్య. ఇక వెంకటేష్ అయితే మరింత దూకుడు ప్రదర్శిస్తున్నాడు. ప్రస్తుతం చేతిలో ఉన్న 3 సినిమాలతో ఏకంగా 40 కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడు ఈ నటుడు.

అటు చిరంజీవి సంగతి అందరికీ తెలిసిందే. ఈయన చాన్నాళ్లుగా తన పారితోషికానికి, థియేట్రికల్ రైట్స్‌కు ముడిపెడుతూ వస్తున్నారు. కొంత డబ్బు రూపేణ తీసుకుంటూ, మరికొంత రైట్స్ రూపంలో అందుకుంటున్నారు. ఈమధ్య తన సినిమాలకు సహ-నిర్మాతగా వ్యవహరిస్తూ భారీగా సంపాదిస్తున్నారు.. ఇలా సగటున తన ప్రతి సినిమాకు 20 కోట్ల రూపాయల వరకు మెగాస్టార్‌కు గిట్టుబాటు అవుతోందని టాక్.

వీళ్లతో పోలిస్తే నాగార్జున సంపాదన తక్కువేం కాదు. బంగార్రాజు హిట్టయిన తర్వాత తన రేటును 20 శాతం సవరించిన కింగ్, ప్రస్తుతం భారీ పారితోషికంతో పాటు.. యాడ్స్, బిగ్ బాస్, ఇతర ఎండోర్స్‌మెంట్స్‌తో భారీగా సంపాదిస్తున్నారు. వీటికి అదనంగా స్టుడియోస్ సంపాదన కూడా నాగార్జునకు అదనపు అడ్వాంటేజ్‌గా కొనసాగుతోంది.






## ఒకప్పుడు లెక్క వేరు... ఇప్పట్నుంచి మరో లెక్క

ఈ స్థాయిలో వీళ్లు పారితోషికాలు తీసుకుంటారని నిజానికి వీళ్లు కూడా ఊహించి ఉండరు. 90ల్లో స్టార్‌డమ్ ఎంజాయ్ చేసిన రోజుల్లో వీళ్లు తీసుకునే రెమ్యూనరేషన్లతో పోలిస్తే, ఇప్పుడు అందుకుంటున్న పేమెంట్స్ చాలా చాలా ఎక్కువ. నిజానికి కరోనా తర్వాత వీళ్ల పారితోషికాలు తగ్గుతాయని అంతా ఊహించారు. కానీ ఊహించని విధంగా నాన్-థియేట్రికల్ రేట్లు (శాటిలైట్, డిజిటల్, హిందీ డబ్బింగ్) పెరగడంతో సీనియర్ హీరోలకు బ్రహ్మాండంగా కలిసొచ్చింది.



వెంకీ నటించిన 2 సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ఓటీటీలోకే వచ్చాయి. వాటికి రికార్డు ధరలు పలికాయి. ఇక బాలయ్య నటించిన తాజా చిత్రం అఖండకు ఓటీటీలో, శాటిలైట్‌లో రికార్డ్ ధర దక్కిన సంగతి తెలిసిందే. నాగార్జున, చిరంజీవి సినిమాలకు కూడా డిజిటల్, శాటిలైట్ మార్కెట్ అమాంతం పెరిగింది. దీంతో మొన్నటివరకు తక్కువ పేమెంట్స్ తీసుకునే ఈ హీరోలు, ఇప్పుడు తన రేట్లు సవరించారు. స్టార్ హీరోల రేంజ్‌లో కాకపోయినా, కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా మార్కెట్లో దూసుకు పోతున్నారు.

## రేట్లు పెంచడంతో స్పీడ్ పెంచిన సీనియర్లు

మొన్నటివరకు చిరంజీవి నుంచి ఏడాదికి ఒక సినిమానే వచ్చేది. కానీ ఇప్పుడు చేతిలో 3 సినిమాలున్నాయి. ఇక బాలకృష్ణ అయితే గ్యాప్ అనే పదమే మరిచిపోయారు. ఓ సినిమా పూర్తి చేయడం మరో సినిమాకు షిఫ్ట్ అవ్వడం. వెంకీ అయితే చాలా టైమ్ తీసుకునేవారు. కానీ ఇప్పుడు ఆయన కూడా స్పీడ్ పెంచేశారు. నాగ్ సంగతి సరేసరి. రేపోమాపో ఆయన ఓటీటీలోకి కూడా ఎంటర్ అయిపోతున్నారు. ఇలా ఈ నలుగురు సీనియర్లు స్పీడ్ పెంచడానికి, వాళ్లు సవరించిన పారితోషికాలే కారణం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

# అటు సమస్య ... ఇటు పరిష్కారం

ఆగస్టు 1 నుంచి తెలుగు సినిమా షూటింగులు ఆగిపోవడంతో భారతీయ చిత్రపరిశ్రమ మొత్తం ఆశ్చర్యపోయింది. బాలీవుడ్‌ని వెనక్కి నెట్టి తెలుగు చిత్రపరిశ్రమ ముందుకొచ్చింది అని అందరూ సంబరాలు జరుపుకుంటున్న సమయంలో ఇలాంటి నిర్ణయం విచిత్రమే కదా. 'మేము కష్టాల్లో ఉన్నాం... సమస్యలు పరిష్కరించుకోవాలి,' అంటూ తెలుగు నిర్మాతలు షూటింగ్‌లు బంద్ పెట్టడం చూసి ఒక బాలీవుడ్ నిర్మాత గమ్మత్తుగా ఉందే అంటూ ట్వీట్ కూడా చేశారు. తెలుగు చిత్రపరిశ్రమ గురించి పూర్తిగా అవగాహన లేని బాలీవుడ్ మీడియా... మనదంతా మేడిపండు వ్యవహారమే అని రాసింది. పుష్ప, ఆర్ ఆర్ ఆర్, మేజర్ వంటి పాన్ ఇండియా చిత్రాలను మనమే అందించాం. అఖండ కళ్లు చెదిరే హిట్స్ కూడా చూశాం. కేజీఎఫ్ 2, విక్రమ్ వంటి అనువాద చిత్రాలను ఘన విజయం చేసింది కూడా తెలుగు ప్రేక్షకులే. మిగతా చిత్రసీమల్లో ఈ మాత్రం సక్సెస్ రేట్ కూడా లేదు. వాళ్లు ఎవరికీ లేని సమస్య తెలుగు సినిమా పరిశ్రమకు ఎందుకు అన్న ప్రశ్నలు చాలామంది మనసులో మెదిలాయి. కేవలం రెండు నెలలు సినిమాలు సరిగా ఆడలేదని నిర్మాతలు షూటింగులు నిలిపివేశారా? అని అడిగితే కాదు అని చెప్పాలి.

తెలుగు సినిమా వెలుగుతోందన్నదీ నిజమే. అన్ని అనుకూలిస్తే రాజమౌళి తీసిన *ఆర్‌ఆర్‌ఆర్* వచ్చే ఆస్కార్ అవార్డుల సమయంలో తెలుగు సినిమా జెండాని రెపరెపలాడించే అవకాశమూ ఉంది. అన్నీ బాగున్నా... సమస్య కూడా ఉంది.

కరోనా కాలం కన్నా ముందు నుంచే అనేక సమస్యలు ఉన్నాయి. అందులో ప్రధానమైనవి: 1) డిజిటల్ ప్రొవైడర్స్‌కి విపియఫ్ చార్జీలు, 2) థియేటర్ల రెంటల్ పద్ధతి, 3) కార్మికుల వేతనాలు, 4) సినిమా తారల పారితోషికాలు, 5) ఓటిటి విడుదలలు.

ఒకప్పుడు థియేటర్లలో సినిమాలను రీళ్ల రూపంలో ప్రదర్శించేవారు. అందుకే అప్పట్లో ఏదైనా సినిమా దారుణంగా పరాజయం పొందితే ప్రింట్ ఖర్చు కూడా రాలేదనేవారు. ఇప్పుడు రీల్స్ లేవు, డిజిటల్ ప్రింట్లని శాటిలైట్ ద్వారా పంపిస్తారు. ఆ సంస్థలు ప్రస్తుతం నిర్మాతల దగ్గర విపిఎఫ్ పేరుతో చార్జీలు వసూలు చేస్తోంది. ఈ వివాదం చాలా కాలంగా ఉంది. అలాగే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఎలా లాభాలు పంచుకోవాలనే విషయంలో చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయి. సినిమా కార్మికులకు ఇప్పటివరకు ప్రతిరోజూ కూలీ (వేజెస్) అన్నీ సినిమాలకి ఒకేలా ఇస్తున్నారు. ఇకపై చిన్న చిత్రాలకు ఒకలా, పెద్ద చిత్రాలకు మరోలా అనుకుంటున్నారు. OTTలలో త్వరగా సినిమాలను విడుదల చెయ్యడం వల్లే జనం థియేటర్లకు రావడం లేదనేది ఒక వాదన. ఈ సమస్యల పరిష్కారం కోసం షూటింగులు ఆపి మీటింగులు పెట్టుకున్నారు నిర్మాతలు.



## *అసలు సమస్య ఆ చిత్రాల వల్లే!*

అయితే, అసలు సమస్య వచ్చింది మాత్రం జూన్, జులైలో విడుదలైన చిత్రాల వల్లే. జూన్ మూడో తేదీన అడివి శేష్ నటించిన మేజర్, కమల్ హాసన్ అనువాద చిత్రం విక్రమ్ ఒకేరోజు విడుదలయ్యాయి. ఈ రెండూ సంచలన విజయాలు దక్కించుకున్నాయి. ఆ తర్వాత ప్రతి వారం ఒక చిత్రం విడుదలైంది. వచ్చిందల్లా వెనక్కి వెళ్లింది. జూన్ 10 నుంచి ఆగస్టు 5 వరకు విడుదలైన అన్ని సినిమాలు నష్టాలనే చూశాయి. అసలు జనం థియేటర్లకు మొత్తంగా మానేశారా అన్న సందేహాలు, భయాలు కలిగింది ఈ సినిమాల ఫలితాలు చూశాకే.

జూన్ 10న నాని నటించిన అంటే సుందరానికి విడుదలైంది. అమెరికాలో మోస్తరు విజయం సాధించింది. అయితే, తెలుగురాష్ట్రాల్లో ఆడలేదు. ఆ తర్వాత వారం రానా దగ్గుబాటి, సాయిపల్లవి నటించిన విరాటపర్వం విడుదలై ఘోర పరాజయం దక్కించుకొంది. సాయిపల్లవి పేరు చెప్తే చాలు జనం థియేటర్లకు వస్తారనుకుంటే ఆ సినిమాకి కేవలం 3 కోట్ల రూపాయల కలెక్షను మాత్రమే వచ్చింది. ఇది పెద్ద షాక్. ఆకాష్ పూరి హీరోగా వచ్చిన చోర్ బజార్, కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన సమ్మతమే సినిమాలు కూడా ఒక్క రోజులోనే దుకాణం సర్దేసాయి.







గోపీచంద్ అంటే ఒక మీడియం రేంజ్ హీరో. ఆయన సినిమాలకు కనీసం ఒక పది, పదిహేను కోట్లయినా రావాలి థియేటర్ల నుంచి. జులై 1న విడుదలైన గోపీచంద్ సినిమా పక్కా కమర్షియల్ థియేటర్ల నుంచి మొత్తంగా ఆరేడు కోట్లు మాత్రమే రాబట్టి పడుకొంది. మాస్ హీరో నటించిన చిత్రం కూడా కనీస ఓపెనింగ్స్ రాబట్టుకోకపోయేసరికి నిర్మాతల గుండెదడ పెరిగింది. సరే, సినిమా బాగా లేదు కాబట్టి జనం రాలేదు అని సర్దిపెట్టుకున్నారు.

మరో వారం తర్వాత మళ్లీ అదే కథ. జులై 8న వచ్చిన హ్యాపీ బర్త్ డే (లావణ్య త్రిపాఠి హీరోయిన్) ఒక్క రోజు కూడా ఆడలేదు.

ఆశలన్నీ ఆ తర్వాత రామ్ నటించిన ది వారియర్ సినిమాపై నిలిపింది తెలుగు చిత్రసీమ. రామ్ సినిమాలకు మంచి ఓపెనింగ్స్ వస్తాయి. సినిమా జనానికి నచ్చితే 40 కోట్లు రావడం గ్యారెంటీ. ఈ లెక్కలు వేసుకున్నారు. పాటలు పెద్ద హిట్. ఒక పాట ఐతే బాగా వైరల్ అయింది. కానీ, ఫలితం మరోసారి కరెంట్‌తీగలా తగిలింది. ది వారియర్ మొదటి మూడు రోజుల తర్వాత కుంగిపోయింది. 15 కోట్లు మాత్రమే థియేటర్ల నుంచి రాబట్టింది.

జులై 22 వచ్చింది... ఇంకో సినిమా విడుదలైంది. ఈసారి వంతు నాగచైతన్యది. చైతన్య హీరోగా దిల్ రాజు నిర్మించిన సినిమా... థాంక్యూ. దిల్‌రాజు అంటే బ్రాండ్ నేమ్. నాగచైతన్య అంతకుముందు లవ్ స్టోరీ,



*బంగార్రాజు* చిత్రాలతో విజయాలు చూసి ఊపు మీదు న్నాడు. పైగా, నాగచైతన్య, దర్శకుడు విక్రమ్‌కుమార్ కలయికలో రూపొందిన చిత్రం అది. అంతకుముందు మనం వంటి సంచలన హిట్ సినిమా ఉంది వీరి కాంబినేషన్‌లో. ఏరకంగా చూసిన మంచి అంచనా లున్న చిత్రం. కానీ, ఈ సినిమా ఫలితమే ఎక్కువ షాక్ ఇచ్చింది. కేవలం 3 కోట్లు మాత్రమే వచ్చాయి థియేటర్ల నుంచి. అమెరికా నుంచి అమలాపురం వరకు అన్నిచోట్లా అదే ఫలితం.

*థాంక్యూ* సినిమా ఫలితం తర్వాతే తెలుగు నిర్మాతల్లో భయం పెరిగిపోయింది. ఇక జనం థియేటర్ల వైపు చూసే పరిస్థితి లేదు అని అందరూ కంగారుపడిపోయారు. రవితేజ నటించిన రామారావు ఆన్ డ్యూటీ జులైలో విడుదలైన చివరి చిత్రం. ఇది ఇంకా ఘోరంగా పరాజయం పాలు అయింది. అంతే, ఆగస్టు 1 నుంచి షూటింగులు నిలిపివేశారు. ఇప్పుడు కూడా సమస్యని గుర్తించి పరిష్కారం చూడకపోతే అంతే సంగతులు అని ఇండస్ట్రీ రంగంలోకి దిగింది.

### పరిష్కారం చూపిన ప్రేక్షకులు

అయితే, తెలుగువాళ్లు సహజంగానే సినిమా ప్రేమికులు. ఆ విషయం మరోసారి రుజువు అయింది. రెండు నెలల పాటు వచ్చిన సినిమాని వచ్చినట్లే తిప్పికొట్టినే తెలుగు ప్రేక్షకులే మళ్లీ ఆగస్టు మొదటివారంలోనే తెలుగు చిత్రసీమకు ఒక మార్గం చూపారు.

ఆగస్టు 5న మరోసారి తెలుగు సినిమాకి అదృష్టం పట్టింది. ఆగస్ట్ 5న పోటాపోటీగా విడుదలయ్యాయి కళ్యాణ్‌రామ్ హీరోగా రూపొందిన *బింబిసార*, దుల్కర్ సల్మాన్ నటించిన తెలుగు చిత్రం సీతారామం. రెండూ విజయం సాధించడం విశేషం.

*బింబిసార* కళ్యాణ్‌రామ్ కెరీర్ లోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది. థియేటర్ల నుంచి పాతిక కోట్లు రాబట్టడంతో కళ్యాణ్‌రామ్ కాలర్ ఎగిరేశారు. ఈ సినిమా అమెరికాలో కూడా అర మిలియన్ డాలర్ల వసూళ్లని రాబట్టింది. ఇక అశ్వనీదత్ నిర్మించిన సీతారామం కలెక్షన్లతో పాటు మంచి చిత్రంగా పేరు కూడా పొందింది. ఈ ఏడాది అమెరికాలో మిలియన్ డాలర్ల వసూళ్లు అందుకున్న అతికొద్ది చిత్రాల్లో ఇదొకటి.

ఒక్క వారమే ఈ ఫలితం అనుకుంటే పొరపాటు. ఆగస్టు 13న వచ్చిన కార్తికేయ *2* కూడా కళ్లు చెదిరే ఓపెనింగ్ సంపాదించింది. ఇది కూడా హిట్ అయింది. నితిన్ నటించిన మాచర్ల నియోజకవర్గం మాత్రం ఆడలేదు. ఆగస్టు మొదటి రెండు వారాల్లో వచ్చిన సినిమాల ఫలితాలను బట్టి నిర్మాతలకు, తెలుగు చిత్రసీమకి ఒక విషయం సుస్పష్టంగా అర్థమైంది.

### కటౌట్ కాదు కంటెంట్

హీరో ఎవరు, దర్శకుడు ఎవరు, నిర్మాత ఎవరు అనేది ప్రేక్షకులు చూడరు. ఇకపైనా, ప్రేక్షకులు థియేటర్లకు రావాలంటే సినిమాలో దమ్ము ఉండాలి. వైవిధ్యమే, ఆసక్తికరంగా చెప్పే విధానంలో ఉండాలి.






ప్రతి హీరో గత రెండేళ్లలో తమ పారితోషికాలను దాదాపు రెట్టింపు చేశారు. దాంతో, బడ్జెట్లు పెరిగాయి. సినిమా ఏమాత్రం తేడా వచ్చినా ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి. ఆచార్య సినిమా విషయంలో జరిగింది అదే. పెద్ద సినిమాలకు కంటెంట్ ముఖ్యం. అలాగే, బడ్జెట్, పారితోషికాల విషయంలో వాస్తవిక దృక్పథం తప్పనిసరి.

చిరంజీవి, రామ్‌చరణ్ వంటి అగ్ర హీరోలు కలిసి నటించిన చిత్రాన్నీ జనం తిప్పికొట్టారు. ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్ సినిమాని కూడా నిర్మొహమాటంగా ఓడించారు. తెలుగువాడు కాకపోయినా దుల్కర్ సల్మాన్ సినిమాని ఆదరించారు తెలుగు ప్రేక్షకులు. స్టార్లు, స్టార్‌డం కన్నా థియేటర్లో మాత్రమే చూడాలనిపించే సినిమాలు తీస్తేనే జనం వస్తారు. అప్పుడే థియేటర్లకు మనుగడ. లేదంటే జనానికి ఓటిటి వేదికపై లభిస్తున్న కంటెంట్ వైపే చూపు ఉంటుంది. ఈ ఏడాది జనం ఇచ్చిన తీర్పు ఇది.

ఈ తీర్పును అర్థం చేసుకోకుండా నిర్మాతలు ఇంకా ప్రయత్నాలు చేసిన వ్యర్థమే. అలాగే, థియేటర్ల టికెట్ రేట్లు కూడా సినిమా కంటెంట్‌కి తగ్గట్లే ఉండాలి. రాజమౌళి సినిమాకి తప్ప మిగతా సినిమాలకు భారీ ధరలు పెట్టేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు.

మూస పద్ధతిని పూర్తిగా తిప్పికొడుతారు. *బింబిసార*, *కార్తికేయ 2*, *సీతారామం*... ఈ మూడు చిత్రాల్లో కథ, కథనాలు వైవిధ్యంగా ఉన్నాయి. ఈ మూడు చిత్రాల దర్శకులకు పెద్ద పేరు లేదు. హీరోలు మధ్యస్థాయి వాళ్లే. అయినా... జనం థియేటర్లకు వచ్చారు. కంటెంట్ ఉంటే చాలు జనం థియేటర్ల వైపు అడుగు లేస్తారు. ఇదే సమస్యకి పరిష్కారం. ఆగస్టులో మూడు సినిమాల విజయాల రహస్యం అదే. వీటితో పాటు వచ్చిన *మాచర్ల నియోజకవర్గం* జూన్, జులై చిత్రాల్లాగే ఫలితం పొందడానికి కారణం కూడా మూసపద్ధతి కథ, కథనాల వల్లే.

నిర్మాతల మీటింగుల వల్ల సాధించిన దానికన్నా రెండు శుక్రవారాల్లో జనం తీర్పు చెప్పి... ఇది సొల్యూషన్ అని దారి చూపారు.

## వాస్తవిక దృక్పథం

ఇది చిన్న, మధ్య సినిమాల పరిస్థితి. మరి పెద్ద హీరోల సినిమాలకు మార్గం ఏంటి? పెద్ద సినిమాలు ఎక్కువ నష్టపోకూడదు అంటే ముందుగా స్క్రిప్ట్ మీద మరింత కసరత్తు చెయ్యాలి. హీరోలకు, దర్శకులకు ఇచ్చే పారితోషికం విషయంలో మార్పులు జరగాలి.



# FIA HOME FOODS ™®

we love food



*It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.*

*Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!*

Foodies In Andhra

#Luv Fia




TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

**CURIE LEARNING**
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**